

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

## చిత్తూరు తిరుపతి

గురువారం 6 నవంబర్ 2025

పేజీలు 12




# యూడీసీదే.. హావా..!

- ఎస్వీ మెటర్నరీ ప్రసూతిలో దారుణ పరిస్థితి..
- సూపరింటెండెంట్ సైతం ఆ గుమస్తా మాటలు వినాల్సిందే..
- ఆయన చెప్పిందే శాసనంగా అధికారులు నడవాల్సిందే

**తిరుపతి మేజర్ న్యూస్** తిరుపతి ప్రభుత్వ మెటర్నటీ ప్రసూతి ఆసు పత్రిలో పరిస్థితులు దారుణంగా తయారయ్యాయి. అక్కడ పనిచేస్తున్న అధికారులకు ఎటువంటి అధికారులు ఉండవవు. వారికి అనుగునంగా నడుస్తున్న క్రింది స్థాయి అధికారులను ఉన్నత స్థాయి అధికారులు ఆశ్రమి స్తున్నారు. ఇందుకు ప్రధానం కారణం ఆ క్రింది స్థాయి ఉద్యోగులు ఉన్నత స్థాయి అధికారులకు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడటంతో పాటు, పెద్ద సంఖ్యలో అవినీతి సొమ్మును సమకూర్చేందుకు పన్నాగం పడుతుంటారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రసూతి ఆసుపత్రిలో పట్టు ఉన్న క్రింది స్థాయి ఉద్యోగులకు ఎర వేసేసి తమకు అనుగుణంగా పనిచేసే యూడీసీ కరూల్స్ కు ఎర వేస్తున్నారు. 2లో..

### యూడీసీ సుధీర్ హవా..

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రస్తుతం పనిచేస్తున్న యూడీసీ ప్రస్తుతం సుదీర్ఘ హవా నడుస్తోంది. సూపరింటెండ్ డాక్టర్ ప్రమీళాదేవి సైతం ఆ యూడీసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సిన పరిస్థితి. ఈ ఏడాది అరవ నెలలో అతనిని బదిలీ చేసినా పట్టుపట్టి అధికారులను మభ్య పెట్టి లంచాలు ముట్టచెప్పి మళ్లీ ప్రసూతి ఆసుపత్రికి బదిలీ అయ్యారు. గతంలో పార్థసారథి సూపరింటెండ్లు సైతం ఆ యూడీసికి భయభ్రాంతులకు గురై ఉద్యోగాలనే వదులుకు నేందుకు సిద్ధమయ్యారు. ఆ గుమస్తా స్థానిక రాజకీయ నేతలతో పాటు పలువురితో పలుకబడి ఉండటంతో అధికా రులు సైతం ఆ గుమాస్తాకు తలవంచక తప్పడం లేదు.

### తిరుమలలో వైభవంగా కార్తీక పౌర్ణమి గరుడసేవ


8లో..



తిరుమలలో బుధవారం రాత్రి కార్తీకపౌర్ణమి గరుడసేవ

### వైభవంగా రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు

4లో..



నంది వాహనంపై ఊరేగిన శివపార్వతులు
భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన మహిళలు

## ఆకాశమే హద్దుగా కుప్పం అభివృద్ధి..



- కుప్పం పురపాలిక అభివృద్ధికి రూ 92.5 కోట్లు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆకాశమే హద్దుగా కుప్పం అభివృద్ధి చెంద బోతోంది. సీఎం చంద్రబాబు సొంత నియోజక వర్గం కొత్త రెక్కలు తొడుక్కో బోతోంది. మౌలిక సదుపాయాలు, పారి శ్రామిక ప్రగతిలో మైలురాయిగా నిలవబో తోంది. ఇంతకీ అంత మిగతా 2లో..


## మాక్ అసెంబ్లీకి పనపాకం హైస్కూలు విద్యార్థి ఎంపిక

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా నిర్వహించబడు తున్న మాక్ అసెంబ్లీ కార్యక్ర మానికి చంద్రగిరి నియోజక వర్గ నుండి పనపాకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వతరగతి విద్యార్థి మద్రి ముని చరణ్ ఎంపికయ్యారు.

4లో



చిన్న వ్యాపారులపై దాడులు | దాడుల వెనుక ఆదిపత్య పోరు | జిల్లా మార్పు ప్రభావమా!



మిగతా 5లో

### అసోసియేషన్ ముసుగులో
## బంగారం విక్రయాల్లో దోపిడీ..!

**గూడూరు మేజర్‌న్యూస్:** బంగారం ధరలు పెరుగుతున్న కొద్దీ బంగారు వ్యాపారుల మధ్య ఆదిపత్య పోరు పతాక స్థాయికి చేరుతోంది. బంగారం, వెండి విక్రయాల్లో ప్రొద్దుటూరు తర్వాత అదే స్థాయిలో విక్రయాలకు పెట్టింది పేరు గూడూరు పట్టణం. ఇక్కడ నిత్యం కేజీల కొద్దీ బంగారం చేతులు మారుతుందంటే అతిశయోక్తి కాదు. ఈ విక్రయాల్లో ఎంత కాగితాల్లో ఉంటుంది. ఎంత అడ్డదారుల్లో విక్రయాలు సాగుతుంటాయో ఆ దేవుడికే ఎరుక. ఇక్కడ జరుగుతున్న క్రయ విక్రయాల్లో నాణ్యతా ప్రమాణాల నుంచి రికార్డుల ప్రకారం జరిగే లావాదేవీలు వరకు అన్నింటా అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. వీరి మధ్య విక్రయాల్లో వ్యత్యాసాలే గత ఇరవై రోజులుగా గూడూరు పట్టణంలో బంగారం దుకాణదారుల మధ్య ఆదిపత్య పోరుకు కారణమౌతున్నాయి.

# ఆకాశమే హద్దుగా కుప్పం అభివృద్ధి..

మొదటిపేజీ తరువాయి

గొప్పగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు దీనికి ఉదాహరణ.. కుప్పం పురపాలిక పరిధిలో 25 వార్డుల అభివృద్ధికి రూ 92.5 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం పురపాలక సంఘం అభివృద్ధి పనులకు గాను రూ 92.5 కోట్లు నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. అందులో 25 వార్డుల నందు డ్రైనేజీ నిర్మాణము కొరకు 19.50 కోట్లు నిధులు కేటాయించటం జరిగిందన్నారు. కుప్పం పట్టణంలోని పాత మునిసిపల్ ఆఫీస్ నందు డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్



కంచర్ల శ్రీకాంత్ , పికెఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ ,కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ ,కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు డైరెక్టర్ శాంతారామ్,కుప్పం మున్సిపల్ అధ్యక్షుడు వెంకటేష్ ,కుప్పం రెస్కో చైర్మన్ ప్రతాప్ లు భూమి పూజా చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుమారు100 కోట్లు రూపాయలతో కుప్పం అభివృద్ధితో పాటు మోడల్ మున్సిపాలిటీగా తయారు చేయాలని ఆదేశించడం జరిగింది అని తెలిపారు.ప్రతీ ఒక్కరు అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ రాజకుమార్,కుప్పం మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ దాము, కుప్పం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్,కౌన్సిలర్లు సురేష్, వేలు, గణపతి, క్లస్టర్ ఇంచార్జి, కౌన్సిలర్ సోము శేఖర్, సతీష్ కుమార్, రెస్కో డైరెక్టర్ శివ, అమీర్ ,క్లస్టర్ ఇంచార్జి కన్నన్, విస్తరణ విభాగ కమిటీ సభ్యుడు మంజునాథ్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ సుధీర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాయ్స్ హాస్టల్ వాచ్‌మెన్ హరి గోపాల్ సస్పెండ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తిరుపతి నగర పరిధిలోని చిన్నారెడ్డి సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్లో వాచ్మెన్ గా పనిచేస్తున్న కె హరి గోపాల్ ను విధులు నుంచి తొలగిస్తు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమ అధికారులకు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. అర్ధరాత్రి విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో ఈ మేరకు ఆయన నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, పొక్సో చట్టం కింద వాచ్మెన్ హరిగోపాల్ పై కేసు నమోదైన విషయం విదితమే. అయినను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించేందుకు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్యాంసుందర్రావు ఈ మెరకు అభియోగ పత్రం జారీ చేశారు. దీనిపై పూర్తి విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై సైతం చర్యలు తీసుకోనినట్లు కలెక్టర్ ఆదేశించారు.

# యూడీసీదే హవా..!

మొదటిపేజీ తరువాయి

**గుమస్తా కాదు..నరకాసురుడు..!** ప్రసూతి ఆసుపత్రిలో ఆయన అధికారులను సైతం శాసిస్తాడు. ఆయనకు తెలియకుండా ఏ వైద్యాధికారి ఆదేశాలు జారీ చేసినా విధివిధానాలు అమలు చేసినా ఆ గుమస్తా ఆగ్రహానికి గురికాక తప్పదు. ఉదయం విధులలోకి వచ్చిన వెంటనే గుమస్తా సూపరింటెండ్తో పాటు మిగిలిన వైద్యాధికారులకు ఆ రోజు జరగాల్సి విధివిధానాలు శాసిస్తాడు. అందుకు అనుగుణంగానే వైద్యాధికారులు పనిచేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ వెబ్సైట్ ఈ ఫైలింగ్ సైతం అతనే చూసుకుంటూ వ్యవహరిస్తున్నాడు. కొనుగోళ్లు, అమ్మకాలు వంటి వ్యహారాలు సైతం ఆయన చూసుకుంటూ హవా వ్యహరిస్తున్నారు. దీంతో పాటు ఆయన అధికారులను యిబ్రాంతులకు గురిచేస్తున్నారు.

## తిరుమలలో మహిళ మృతి

**తిరుమల క్రైమ్ మేజర్‌న్యూస్** తిరుమల ప్రధాన కళ్యాణకట్ట ఎదురుగా ఓపెన్ షెడ్ లో ఓ మహిళకు పిట్స్ వచ్చింది. స్థానికుల సహకారంతో ఆమెను వెంటనే అశ్విని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి రుయాకు తీసుకెళ్లాలని సూచించారు. బుధవారం రుయాలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆమె మృతిపై పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె పేరు మంగ(40) ప్రాథమిక విచారణలో తేలిందని మృతురాలి వివరాలు తెలిసిన వ్యక్తులు తిరుమల వన్ టౌన్ పోలీసులను 9440796768, 9440796771, 0877-2289027 నంబర్ల ద్వారా సంప్రదించాలని కోరారు.

## బత్తెయ్య కుమార్తె నిశ్చితార్థంలో దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టెసాయి బుధవారం తన స్నేహితులు బత్తయ్య కుమార్తె నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తయ్య కుటుంబ సభ్యులకు శ్రీకాళ హస్తీశ్వర స్వామి అమ్మవారి



చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. చైర్మన్. ఆయనతోపాటు పట్టణ ప్రముఖులు మిత్రులు పార్టీ శ్రేణులు ఉమ్మడి పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి.. ఎమ్మెల్యే గురజాల

**చెత్త సేకరణకు ఈ ఆటోల పంపిణీ**

**గుడిపాల, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. బుధవారం గుడిపాల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఎం ఏజేవై (ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన) ద్వారా గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణ కోసం మంజూరైన ఐదు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే స్వయంగా ఆటోను నడిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో



అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ ఆటోలను సద్వినియోగం చేసుకొని గ్రామాలను శుభ్రంగా ఉంచడంతో పాటు, వ్యర్థాలను సరైన రీతిలో ప్రాసెసింగ్ చేసి ఆదాయాన్ని పొందాలన్నారు. మండలంలోని వెంగమాంబ పురం, వసంతాపురం, మరకాల కుప్పం,, బొమ్మసముద్రం, శ్రీరంగంపల్లి గ్రామ పంచాయతీలకు ఈ-ఆటోలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శిరీష, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, మండల తెదేపా అధ్యక్షుడు సుబ్బానాయుడు, సింగల్ విండో చైర్మన్ ప్రతాప్ నాయుడు, ఉపాధ్యక్షుడు ధన సింగ్, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి జి.హేమాద్రి నాయుడు, నాయకులు బాలాజీ నాయుడు అనిల్, జి.హరిప్రసాద్, హరి, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దేశ ఆరోగ్య భవిష్యత్తు ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసా యం ద్వారా పండించిన పంటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని దేశ ఆరోగ్య భవిష్యత్తు ప్రకృతి వ్యవసాయం తోనే ఉంటుందని దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని చిత్తూరు జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం శిక్షణ అధికారి నాంచారమ్మ అన్నారు . బుధవారం పెను మూరు మండలంలోని జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించే భాగంలో 70 మంది నూతన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పెనుమూరు మండలం చార్వాకాన్ని పల్లె క్లస్టర్ చార్వా గాని పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు మనె మ్మ సాగు చేస్తున్న



ఏటీఎం ,ఏ గ్రేడ్, పి ఎం డి ఎస్ ఆర్టీవిస్ నమూనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు .ఈ సందర్భంగా నూతన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఏ గ్రేడ్ ఎలా వేయాలి ఏటీఎం ఎలా వేయాలి ఏ ఏ విత్తనాలు నాటాలి వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని రామ కృష్ణాపురం పంచాయతీ పరిధిలోని రాసినం పల్లి గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ రైతు లక్ష్మి ఏ గ్రేడ్, పేటీఎం అలాగే స్థానికంగా ఉన్నటువంటి పులిగుంట్లేశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని అలాగే సుధాకర్ నాయుడు నిర్వహిస్తున్నటు వంటి ఎన్పీఎం సెంటర్ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ఉపకరణాలైన ద్రవ జీవామృతం ,ఘనజీవామృతం ,బీజామృతం విత్తన శుద్ధి, విత్తన గుళికలు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా చేసి శిక్షణలో నూతన కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ గురు ప్రసాద్, రెడ్డి కుమారి ,లక్ష్మి, హనుమంతు, రాజమ్మ, రమేష్ సుధాకర్ నాయుడు, హరికృష్ణా రెడ్డి ,రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఈవి చార్జింగ్ స్టేషన్లు

**ప్రయోగాత్మకంగా విద్యుత్ ఉద్యోగుల గృహాలకు ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లు**
**11కెవి ఫీడర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వేగవంతం**

## -సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జాతీయ రహదారుల్లో విద్యుత్ వావాహన వినియోగదారుల సౌకర్యార్థం ఎపిఎస్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు.తిరుపతి ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యా లయం నుంచి బుధవారం డైరెక్టర్లు పి.అయూబ్ ఖాన్,కె. గురవయ్య, కె.రామమోహన్ రావులతో కలిసి 9 జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో జాతీయ రహదారి పక్కన వున్న సబ్-స్టేషన్ల ప్రాంగణంలో ఈవి చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అనువుగా వున్న ప్రాంతాలను గుర్తించాలని ఎస్ఈలను ఆదేశించారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసి వున్న ఈవి చార్జింగ్ స్టేషన్లను



పరిశీలించి,అధ్యయనం చేయాలని సూచించారు.సబ్-స్టేషన్లతో పాటు ప్రభుత్వ స్థలాలు,ఆసుపత్రులు తదితర ప్రాంతాలను కూడా పరిశీలించాలన్నారు.ఈ అంశంపై వారం రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో ఒక్కో జిల్లాలో 100 మంది విద్యుత్ ఉద్యోగుల స్వగృహాలకు ప్రయోగాత్మకంగా ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లను అమర్చడం ద్వారా వాటి పనితీరును అధ్యయనం చేయాలని సూచించారు. ఈ-వ్యాలెట్ రీచార్జింగ్ ప్రక్రియ,ఎస్ఎంఎస్ అలర్ట్స్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి,వినియోగంపై పూర్తి స్థాయిలో నమ్మకం కలిగిన తర్వాతనే వాటిని వినియోగదారులకు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో 11కెవి ఫీడర్లకు స్మార్ట్ మీటర్లను అమర్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లకు మీటర్లను అమర్చే పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ జె.రమణా దేవి, 9 జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు చంద్ర శేఖర్ రావు,ఇస్మాయిల్ అహ్మద్, రాఘవేంద్ర,శేషాద్రి శేఖర్,రమణ,ప్రదీప్ కుమార్,సుధాకర్,సంపత్ కుమార్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూపతేశ్వర స్వామిని దర్శించుకున్న ఏఎంసీ చైర్మన్



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని యాకశిర తిప్పపై వెలసిన గౌరీ సమేత భూపతేశ్వర స్వామిని బుధవారం వాకాడు ఏఎంసి చైర్మన్ మర్రి ప్రమీల,కోట బిట్టు-2 ఎంపీటీసీ దారా సురేష్ దంపతులు దర్శించుకున్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా యాకశిరి తిప్పపై వెలసిన భూపతేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఏఎంసీ చైర్మన్ దంపతులను స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,మైనార్టీ సెల్ చిట్టమూరు మండలం అధ్యక్షులు ఎస్ కె రషీద్ లు దగ్గరుండి స్వామి వారిని దర్శనం చేయించి,శాలువాలతో సన్మానించి, సత్కరించి,ఆలయ అభివృద్ధిని,చరిత్రను వివరించారు. పండితులు ఏఎంసీ చైర్మన్ దంపతులను ఆశీర్వదించి,తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితోపాటు వేగూరు గోపాలయ్య ఉన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శివాలయాలు శివ నామ స్మరణతోపాటు దీపాలతో సర్వాంగ సుందరంగా మారాయి. బుధవారం ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా గూడూరు పట్టణంలోని ఆలయాల్లో పూజలు దీపాలు వెలిగించేందుకు నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. అంతే కాకుండా పలు శివాలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీకదీపం పెట్టుకునేందుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు దర్శన క్యూలైన్లో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని భక్తుల తాకిడి ఉన్న ఆలయాలకి పోలీస్ సిబ్బంది ఏర్పాట్లు పరిశీలించారు. కార్తీక దీపాలు వెలిగించే భక్తులు, మహిళలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.

## భక్తి భావంతో సత్యనారాయణ వ్రతం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కార్తిక పౌర్ణమిన పురస్కరించుకుని రాయల చెరువు గ్రామం లోని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి స్వగృహంలో అత్యంత భక్తి భావంతో బుధవారం సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు ఈ వ్రతానికి టిడిపి మహిళా నాయకురాలు గ్రామంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు వచ్చిన మహిళా భక్తులకు తిరుమలరెడ్డి దంపతులు పసుపు కుంకుమలతో సారెను అందజేశారు ఈ కార్యక్రమంలో రాయలచెరువు గ్రామ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సులు



**చిత్తూరు క్రైమ్ మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందిస్తూ, సైబర్ నేరాలు, మహిళల భద్రత, మత్తుమందుల ముప్పు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు చిత్తూరు పోలీసులు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం చిత్తూరు పట్టణంలోని విజయం డిగ్రీ కళాశాలలో చిత్తూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర మరియు క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావుల ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలు, మత్తుమందుల వాడకంతో కలిగే ప్రమాదాలు, రోడ్డు భద్రత వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు.

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి...**

1 టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాల వలలో పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మత్తు అలవాటు వ్యక్తి భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబానికీ ఇబ్బందులు తెస్తుందని హెచ్చరించారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. సైబర్

**మోసాలపై అప్రమత్తంగా ఉండాలి**

సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్త వహించాలని, తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద సందేశాలను నమ్మరాదని సూచించారు. మహిళల భద్రత కోసం రూపొందించిన 'శక్తి' మొబైల్ యాప్ ఉపయోగంపై ఆయన వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చని, ప్రతి మహిళా తప్పనిసరిగా ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

**'డిజిటల్ అరెస్ట్' మోసపూరిత పద్ధతిపై హెచ్చరిక...**

క్రైమ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ఇటీవల సైబర్ మోసగాళ్లు "డిజిటల్ అరెస్ట్" పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. సైబర్ పోలీసులుగా నటిస్తూ వీడియో కాల్స్ లేదా ఫోన్ ద్వారా "మీపై కేసు నమోదైంది" అంటూ డబ్బు వసూలు చేస్తున్నారని వివరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు 1930 నంబర్కు వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. నిజమైన పోలీసులు డిజిటల్‌గా ఎవరినీ అరెస్ట్ చేయరని, ఎటువంటి లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత లేదా బ్యాంక్ వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని హెచ్చరించారు.

## అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

– ర్యాగింగ్ వ్యతిరేక ర్యాలీపై పోలీసుల ఆంక్షలు
– మండిపడ్డ విద్యార్థి సంఘాలు: వర్సిటీ ఎదుట పెద్ద ఎత్తున నిరసన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** న్యూస్:ప్రొఫెసర్ ఎస్వీయూ ర్యాగింగ్కు మద్దతు ఇచ్చిన సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఎస్వీయూలో బుధవారం విద్యార్థి సంఘాలు, ర్యాగింగ్ కు గురైన విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వర్సిటీలో సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డి స్వయంగా తరగతిలో కూర్చొని సీనియర్ విద్యార్థుల చేత జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేయిస్తూ అసభ్యంగా ప్రవర్తించడం దారుణమన్నారు. అలాంటి ప్రొఫెసర్ ను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి బాధిత విద్యార్థినులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ర్యాగింగ్ కు వ్యతిరేకంగా పోరాడిన విద్యార్థి సంఘాల నాయకులైన ఎనిమిది మంది మీద వర్సిటీ రిజిస్ట్రార్ భూపతినాయుడు, రెక్టార్ అప్పారావు కలిసి వర్సిటీకి సంబంధం లేని వ్యక్తి మోహన్ నాయుడు అనే వ్యక్తి పేరు మీద క్యాంపస్ పోలీస్ స్టేషన్లో అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. ఇలాంటి కేసులకు భయపడే ప్రసక్తే లేదని, బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందని అవసరమైతే పరిపాలన భవనం ముందు నిరాహార దీక్ష చేపడతామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విశ్వవిద్యాలయాల కో-కన్వీనర్ అశోక్ కుమార్, ఎస్ఎఫ్ఐ ఎస్వీయూ అధ్యక్షులు నరసన్న, కార్యదర్శి వినోద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్, పీడీఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆశ, ఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్య క్షుడు శివ బాలాజీ, ఎన్ఎల్ఎస్ఏ వ్యవస్థాపకుడు సుందరరాజు, జీవి నేవ్స్ వ్యవస్థాపకుడు శివశంకర్ నాయక్, జేబీఎస్ఎఫ్ కన్వీనర్ భార్గవ్ సాయి, పవిత్ర, నరసన్న, అనిత, తిరుమలేశు, షేక్ షా, మన్సూర్, చందు నాయక్, తిప్పేస్వామి, ఆదిత్య, అభిషేక్, ఇమ్రాన్, విద్యార్థులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**మా బిడ్డకు న్యాయం జరగలేదని తల్లిదండ్రుల ఆవేదన**

ఎస్వీయూ సైకాలజీ డిపార్ట్మెంట్లో ప్రొఫెసర్ ఆధ్వర్యంలో ర్యాగింగ్‌కు గురైన బాధిత విద్యార్థినీ తల్లిదండ్రులు మాట్లాడుతూ, "మా బిడ్డలకు వర్సిటీలో న్యాయం జరగడం లేదని, యాజమాన్యం తప్పు చేసిన ప్రొఫెసర్ ను కాపాడడానికి ప్రయత్నిస్తోందని విద్యార్థులు న్యాయం కోరుతూ పోరాడుతుంటే, పోలీసులు కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. డిపార్ట్మెంట్లో జరిగిన ర్యాగింగ్ ఘటనకు సంబంధించిన టైమింగ్ సీసీటీవీ ఫుటేజ్ మాకు చూపించాలని డిమాండ్ చేశారు.

## కార్తీక పౌర్ణమి శోభ..భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలో, అలాగే మండల పరిధిలోని వివిధ శైవ క్షేత్రాలలో శివనామస్మరణలు మిన్నంటాయి. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శివుడిని ఆరాధించారు. ఆలయ ప్రాంగ ణాలు శివనామ జపాలతో మారుమోగాయి. స్వర్ణముఖి నది తీరాన కొలువై ఉన్న శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయం, అలాగే జంబుకేశ్వర స్వామి ఆలయంతో పాటు వివిధ శైవ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, తమ భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా, ఆలయాల వద్ద భక్తులు దీపాలను వెలిగించి, తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. దీపారాధన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది, ఆలయ ప్రాంగణం దీపాల కాంతులతో వెలిగిపోయింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మహిళలు స్వర్ణముఖి నదిలో కార్తీక దీపాలను వదిలారు. ఈ దీపాలను నదిలో వదలడం ద్వారా తమ కుటుంబాలకు శుభం కలుగుతుందని, పాపాలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. నదిలో తేలియాడే దీపాలు ఒక అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరించాయి.

## ముట్టెంబాక కల్లు సొసైటీ మాజీ అధ్యక్షులు చినగ వెంకటసుబ్బయ్య మృతి



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలం ముట్టెంబాక గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యుడు, ముట్టెంబాక కల్లు సొసైటీ మాజీ అధ్యక్షులు చినగ వెంకటసుబ్బయ్య అలియాస్ ఆఫీస్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి పల్లంపర్తి గోపాల్ రెడ్డి సంతాపం తెలియజేస్తూ, వెంకటసుబ్బయ్య కుటుంబానికి తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పల్లంపర్తి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వెంకటసుబ్బయ్య చిన్ననాటి నుంచి సేవా భావం కలిగిన వ్యక్తి అన్నారు. వెంకటసుబ్బయ్య తనకు చిన్నప్పటి నుంచి తన అనుచరుడుగా కొనసాగడం జరిగిందన్నారు.

## ఆక్రమణ నుంచి కోనేరు స్థలాన్ని కాపాడాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపలంలోని పురాతన కాలానికి చెందిన కోనేరు స్థలం ఆక్రమణకు గురైందని పుష్ప బుధవారం వెదురుకుప్పం తహసిల్దార్ కు ఫిర్యాదు చేసింది. తమ ఇంటి పక్కనే ఓ వ్యక్తి కోనేరుకు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించుకున్నారని, కోనేరు స్థలాన్ని కాపాడాలని ఆమె తహసిల్దార్ బాబుకు వినతిపత్రం అందజేశారు. పరిశీలించి న్యాయం చేస్తామని తహసిల్దార్ చెప్పారు.

## వైద్య కళాశాలలు ప్రైవేటీకరణైతే పేదలకు వైద్యం, విద్య దూరం : మాజీ ఎమ్మెల్యే కిలివేటి



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** పేదలకు మెరుగైన వైద్యం అందకుండా చేయాలని వ్యక్తితో నేడు చంద్రబాబు నాయుడు తలపెడుతున్న వైద్య కళాశాల ప్రైవేటీకరణ ప్రక్రియను విరమించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని ఏకొల్లు, వేణుంబాక, గ్రామాల్లో ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి, సీనియర్ నాయకుడు వేణుంభాక మన స్వామి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కిలివేటి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలోని వైద్య కళాశాలలను పూర్తిగా కార్పొరేట్ వ్యవస్థకు అప్పగించి చేతిలో దులుపుకునే పనిలో ఉన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ అల్లూరు రాహుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సురేష్ రెడ్డి, సీనియర్ నాయకుడు మునస్వామి స్వామి నాయుడు, భాస్కర్ నాయుడు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ చేసిన వ్యక్తి అరెస్టు



**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** మండలంలోని గంగమ్మ గుడి గ్రామానికి చెందిన కే చిట్టిబాబు నాయుడు ఇంటిలో బీరువా పగలగొట్టి బంగారు నగలు వెండి వస్తువులను దొంగలించిన సంఘటన ఈ సంవత్సరం ఆగస్టు 23 వ తేదీ జరిగింది. దీనిపై సమగ్రంగా విచారణ జరిపి దీనికి సంబంధించిన దొంగతనం చేసిన వ్యక్తిని మంగళవారం సాయంత్రం ఐదు గంటలు సమయంలో తమిళనాడు రాష్ట్రం చెన్నై లోని మనలికి చెందిన సుందర్ రాజును 24 తిరువల్లూరు జిల్లాలో అరెస్టు చేసి అతని వద్ద నుండి 5000 లో నగదు, ఒక స్కూటీ వాహనాన్ని స్వాధీనం చేసుకొని అరెస్టు చేసిన ముద్దాయిని న్యాయస్థానంలో హాజరపరిచి కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ కు పంపించడం జరిగిందని ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్ తెలిపారు.

## ముక్కంటి సేవలో ఉగ్ర నరసింహారెడ్డి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఈవో బాపిరెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపిఆర్ఓ రవి పాల్గొన్నారు.

# వైభవంగా రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు

**నంది వాహనంపై ఊరేగిన శివపార్వతులు**

**రుద్రపాదాల ముక్కోటి మహిమాన్వితం...**

**పిండి దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన మహిళలు**





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తొండవాడ గ్రామంలో వెలసిన శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగాయి. రుద్ర పాదాల ముక్కోటి దేవాలయంలో అగస్త్య మహాముని క్షేత్రమైన ఈ పుణ్యస్థలంలో ఈరోజు బుధవారం రుద్రపాదాల ముక్కోటి సందర్భంగా తెల్లవారుజామున 1.30 గంటలకు అగస్త్య మహామునికి మొదటగా ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల నడుమ, మంగళవాయిద్యాల నినాదాలతో ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వరస్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. విభూది, చందన, కుంకుమలతో సువాసన వెదజల్లే పుష్పాలతోస్వామివారిని అలంకరించి, విశేష శృంగార దర్శనంతో ఉదయం 4గంటల నుంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి పిండి దీపాలు, నేతి దీపాలతో ముక్కులు చెల్లించుకొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శివపార్వతుల దర్శన భాగ్యం కోసం మహిళలు, పురుషులు, పిల్లలతో సహా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది కూడా భక్తులకు తీర్థప్రసాదాలు అందిస్తూ, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఉత్సవాల భాగంగా శివపార్వతులు నందివాహనంపై ఊరేగి భక్తులను ఆశీర్వదించారు. ఆలయ పరిసరాలు ఓం నమశ్శివాయ నినాదాలతో మార్మోగాయి. ఉత్సవాలలో భాగంగా రేపు గురువారం ఉదయం 8గంటలకు శివ పార్వతులు కామధేను వాహనంపై ఊరేగింపు మహోత్సవం వైభవంగా జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం వైభవంగా జరగనుంది. ఆలయ ధర్మకర్త భక్తులందరినీ స్వామి అమ్మవారి కళ్యాణోత్సవంలో పాల్గొని దైవానుగ్రహం పొందాలని విజ్ఞప్తి చేశారు.

భారీగా భక్తులు తరలివస్తారని ముందస్తుగా అంచనా వేసిన పోలీసు విభాగం సమగ్ర ఏర్పాట్లు చేపట్టింది. ప్రతి ముఖ్యమైన ప్రదేశంలో భద్రతా సిబ్బందిని నియమించి, భక్తులకు సులభ దర్శనం లభించేలా మార్గదర్శక సూచనలు, బారికేడ్లు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. స్వర్ణముఖి నదిలో ఇటీవల కురిసిన వర్షాలతో నీటి మట్టం పెరగడంతో, భక్తుల భద్రత కోసం పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రవహిస్తున్న నీటిలోకి వెళ్లే ప్రయత్నం చేసిన వారిని సమయానికి ఒడ్డుకు చేర్చడం ద్వారా ప్రమాదాలను నివారించారు. పోలీసుల తక్షణ స్పందన, సేవా భావం చూసి భక్తులు ప్రశంసలు కురిపించారు. భక్తుల కోసం నిజంగా అద్భుతంగా పనిచేశారు అంటూ పలువురు పోలీసు సిబ్బందిని అభినందించారు. మొగిలి రఘురామిరెడ్డి మాట్లాడుతూ మా దేవస్థానంలో ఇంత పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చినా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉత్సవాలు విజయవంతంగా ముగిసేలా కృషి చేసిన పోలీసులు, విద్యుత్ అధికారులు, పంచాయతీ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, ఆలయ సిబ్బంది అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది. ఆలయ ఆవరణలో భజన బృందాలు, వేదపారాయణం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో దేవాలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నట్లు తెలిపారు.

## మాక్ అసెంబ్లీకి పనపాకం హైస్కూలు విద్యార్థి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న విద్యార్థులతో




మాక్ అసెంబ్లీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ లోను అన్ని నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా చంద్రగిరి నియోజకవర్గం తరపున పనపాకంజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల 10వ తరగతి విద్యార్థి మ(త్రి)ముని చరణ్ ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములోని 175 నియోజకవర్గాల నుంచి ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక్కరిని మాక్ అసెంబ్లీ ఎమ్మెల్యేకి విద్యార్థులను ఎంపిక చేసి పంపాలని విద్యాశాఖ కమిషన్ ఆదేశించడంతో నియోజక వర్గాల్లోని స్కూల్‌స్థాయిలో ఎంపిక అయిన వారు, మండల స్థాయిలో ఎంపిక అయిన వారు నియోజకవర్గ మొత్తానికి ఒక విద్యార్థిని ఎంపిక చేస్తారు. అలా ఎంపికైన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో ఈ నెల 24, 26 తేదీలలో విద్యార్థి ఎమ్మెల్యేల మాక్ అసెంబ్లీ నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు. ఇలా అన్ని పాఠశాలల నుంచి మాక్‌అసెంబ్లీ నిర్వహించి ఎంపికైనవిద్యార్థులను రాష్ట్రస్థాయికి పంపాలని రాష్ట్రవిద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చంద్రగిరి నియోజక వర్గస్థాయిలో ఎంపికైన పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లెకు చెందిన మ(త్రి)ముని చరణ్ ఎంపికయ్యారు. ఈవిద్యార్థి పనపాకం జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుతున్నాడు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల పనపాకం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజువాని, పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## పరమేశ్వరుని సేవలో ఎమ్మెల్యే ప్రశాంతి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా కొవ్వూరు శాసనసభ్యులు ప్రశాంతి బుధవారం శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఈఓ బాపిరెడ్డి దంపతులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో ఆమెకు స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఎపిఆర్ఓ రవి పాల్గొన్నారు.



## కార్తీక పౌర్ణమి శోభ.. భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి సందర్భంగా నాయుడుపేట పట్టణంలో, అలాగే మండల పరిధి లోని వివిధ శైవ క్షేత్రాలలో శివనామస్మరణలు మిన్నంటాయి. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శివుడిని ఆరాధించారు, ఆలయ ప్రాంగణాలు శివనామ జపాలతో మారుమోగాయి. స్వర్ణముఖి నది తీరాన కొలువై ఉన్న శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం, అలాగే జంబుకేశ్వర స్వామి ఆలయలతో పాటు వివిధ శైవ క్షేత్రాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, తమభక్తిని చాటుకున్నారు. ఆలయాల వద్ద భక్తులు దీపాలను వెలిగించి, తమ కోరికలు నెరవేరాలని ప్రార్థించారు. దీపారాధన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది, ఆలయ ప్రాంగణం దీపాల కాంతులతో వెలిగిపోయింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మహిళలు స్వర్ణముఖి నదిలో కార్తీక దీపాలను వదిలారు. ఈ దీపాలను నదిలో వదలడం ద్వారా తమ కుటుంబాలకు శుభం కలుగుతుందని, పాపాలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. నదిలో తేలియాడే దీపాలు ఒక అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరించాయి.





## కదిరిబండ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలోని 2 వార్డు యాలజనూరు ప్రక్కన వెలసిన శ్రీ కదిరిబండ లక్ష్మీనరసింహ స్వామిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ బుధవారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కడ అడ్వైజర్ రాజ్ కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్‌ఇంచార్జ్ ఎం.రోహిత్ కుమార్, యూనిట్ ఇన్‌చార్జ్ ముత్తు, టిఎన్ఎస్ఎఫ్ ప్రశాంత్, వెంకటేష్, నవీన్ తెలుగు దేశం నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తాదులు పాల్గొన్నారు.





## సముద్ర తీరంలో పెట్రోలు, గ్యాస్ నిక్షేపాల కోసం సర్వే

**వాకాడు, మేజర్‌న్యూస్:** మిషన్ అన్వేషణ పెట్రోలు, డీజిల్, గ్యాస్ నిక్షేపాలకు పరీక్షలు తిరుపతి జిల్లాలో సముద్ర తీర మండలాల్లో నిర్వహణ భూగర్భంలో పెట్రోలు డీజిల్ గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయన్న ఉద్దేశంతో ఓఎన్‌జిసి ఆదేశాల మేరకు జిల్లాలోని మిషన్ అన్వేషణ కార్యక్రమమును క్షేత్రస్థాయిలో సర్వేకు శ్రీకారం చుట్టారు. సర్వే విజయవాడ నుంచి తిరుపతి జిల్లా సూళ్లూరుపేట వరకు చేపట్టే విధంగా శ్రీకారం చుట్టారు. తాజాగా చిట్టమూరు మండలం నుండి నేడు వాకాడు మండలం పరిధిలో వ్యవసాయ భూముల్లో పరీక్షలు చేపట్టారు. మండలానికి రెండు మూడు నిక్షేపాలున్న సమీప అవసరాలకు వినియోగించవచ్చునని ఓఎన్జిసి ఉద్దేశం. తద్వారా వినియోగదారులపై కొంత మేరకు భారం తగ్గనుంది. ఈ నేపథ్యంలో మట్టి పరీక్షలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నారు. సాటిలైట్ ఆధారంగా సర్వే చేపట్టారు. ఇందులో భాగంగా 80 అడుగుల లోతులో డ్రిల్లింగ్ ద్వారా మట్టిని సేకరించి నమూనాలను ఢిల్లీకి పంపనున్నారు. నమూనాలును ఢిల్లీలోని ఓఎన్జిసి పరిశోధనా కేంద్రానికి పంపిస్తున్నారు. అక్కడ ప్రాథమికంగా నిర్ధారణ కాగా పరీక్షలు నిర్వహించనున్నారు. తద్వారా భూగర్భంలోని నిక్షేపాలను వెలికి తీసి అవసరాలకు వినియోగించనున్నారు. ఈ సర్వే పిఆర్ఓ సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుధీర్ విలేకరులతో మాట్లాడుతూ రైతులు సానుకూలంగా స్పందించి ఎటువంటి ఆటంకం లేకుండా పరీక్షలు నిర్వహించడానికి తోడ్పడ్డారని రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.





# అసోసియేషన్ ముసుగులో... బంగారం విక్రయాల్లో దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఒక రోజు తూనికలు కొలతలు శాక అధికారులు దాడులు చేస్తే మరో రోజు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు మరో రోజు జీఎస్టి దాడులు చేస్తూ చర్చనీయాంశంగా తయారైంది. దీనికితోడు గూడూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లాలోకి వెళ్లి పోతుందన్న కారణం కూడ అధికారులు దాడులకు మరో కారణంగా తెలుస్తోంది. ఎటూ జిల్లాలో నుంచి వెళ్లి పోతుంది వచ్చిన వరకు దండుకుందాం అనే కోణంలో అధికారులు తరచూ దాడులకు దిగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. తరచూ దాడులు చేస్తే వ్యాపారులు అందరూ ఒక నిర్ణయానికి వచ్చి అధికారులకు ముడుపులు కట్టబెట్టడం మినహా మరో మార్గం లేదని అభిప్రాయం వ్యాపారుల్లో వినవస్తోంది. గూడూరు పట్టణంలో జ్యుయలరీ (బంగారు, వెండి ఆభరణాలు) అసోసియేషన్‌కు పాన్‌బ్రోకర్స్‌కు మద్య తీవ్ర స్థాయిలో విబేధాలు నెలకొని ఉన్నట్లు తెల్సింది. కొందరు పాన్ బ్రోకర్స్ బంగారు నగల విక్రయాలు కూడ చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అయితే జ్యుయలరీ అసోసియేషన్‌లో సభ్యత్వం లేకుండా ఆభరణాలు విక్రయం చేయడంపై జ్యుయలరీ అసోసియేషన్ కినుక వహిస్తున్నట్లు సమాచారం. దీంతో అసోసియేషన్ కనుసన్నల్లో మసలతూ జేబులు నింపుకుంటున్న వివిధ శాఖల అధికారులచే ఆభరణాల విక్రయ దుకాణాలు(పాన్ బ్రోకర్స్)పై ఈ శాఖల అధికారులు దాడులు చేయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఇరవై రోజులుగా పట్టణంలో ఆభరణాల విక్రయ దుకాణదారులు అధికారులు ఎపుడు వస్తారో అంటూ భయం భయంగా విక్రయాలు సాగిస్తున్నారు. ఒక దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తుంటే మిగిలిన దుకాణాలు అన్నీ మూత పడుతుండంతో వినియోగదారులు బంగారం విక్రయాల్లో సాగుతున్న దోపిడీ కారణంగానే అధికారులు వస్తుంటే మూసుకుని వెళ్లి పోతున్నారన్న అభిప్రాయపడుతున్నారు. పట్టణంలోకి తూనికలు కొలతలు, విజలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, జీఎస్టి అధికారులు వస్తున్నారన్న సమాచారం వస్తే బంగారం దుకాణాలు అన్నీ మూతపడుతున్నాయి. అధికారుల దాడుల వెనుక అసోసియేషన్ ప్రమేయంపై దుకాణదారులు తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు తెల్సింది. ఇటీవల పట్టణంలో జరుగుతున్న దాడులపై అసోసియేషన్ సమావేశం నిర్వహించి చర్చించుకున్నట్లు తెల్సింది. బంగారం విక్రయిస్తున్న అన్ని దుకాణాలు యజమానులు అసోసియేసన్‌లో సభ్యత్వం తీసుకోవాల్సిందేనని లేదంటే విక్రయాలు చేయకూడదని కేవలం బంగారు నగలు తాకట్టు పెట్టుకోవడానికే పరిమితం కావలన్నట్లు చర్చలు సాగినట్లు తెలుస్తోంది. 24క్యారెట్లు అని 22 క్యారెట్లు అంటగట్టే వ్యాపారులు హాల్‌మార్క్ అని నకిలీ మార్క్ ఆభరణాలు విక్రయాలు చేస్తున్నా వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. అడ్డదారుల్లో బంగారు బిస్కట్లు తీసుకువచ్చి కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నా అధికారులకు పట్టదన్న విమర్శలున్నాయి. గతంలోనూ జ్యుయలరీ అసోసియేషన్ బంగారు ఆభరణాలు తయారు చేసే దుకాణదారులను కూడా అడ్డుకోవడం జరిగింది. ఆభరణాలు తయారీ వరకు ఉండాలి కాని ఆభరణాలు విక్రాయలు చేయకూడదంటూ పేర్కొన్నారు. ఆభరణాల విక్రయాల్లో తరుగులు, నాణ్యత పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టాల్సిన అధికారులు అవకతవకలకు పాల్పడుతుండడంతో వినియోగదారులు భారీగా దోపిడీకి గురౌవడమే కాకుండా ప్రభుత్వానికి రావలసిన పన్నులు వ్యాపారుల జేబుల్లోకి వెళ్లుతున్నాయి. ఇకనైనా అధికారులు వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన బంగారు విక్రయాలు జరిగేలా చూడడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవల్సి ఉంది.

## ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కుప్పం తహసీల్దారు చిట్టిబాబు



**కుప్పం, మేజర్‌న్యూస్:** దేశంలోని పేద కుటుంబాలకు వంట గ్యాస్ అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద గృహిణులకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందని కుప్పం తహసీల్దారు చిట్టిబాబు తెలిపారు. ఈ పథకంలో భాగంగా చమురు మార్కెటింగ్ కంపెనీ ద్వారా ప్రతి లబ్ధిదారురాలకు ఉచిత గ్యాస్‌స్టవ్ విలువ రూ.990 చొప్పున అందించబడుతుందని, అదనంగా మొదటి సిలిండర్ రీఫిల్ పూర్తిగా ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రస్తుతం సిలిండర్ ధర రూ. 889 కాగా, ప్రతి రీఫిల్‌పై రూ. 200 సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. లబ్ధిదారురాలు 5 కిలోల డిబిసి కనెక్షన్ కోరితే, ప్రభుత్వ బడ్జెట్(ప్రభుత్వ) మద్దతు రూ.2,050 మాత్రమే ఉంటుంది. అదనంగా రూ.200 మొత్తాన్ని ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల ద్వారా మంజూరు చేస్తాయన్నారు. ఉజ్వల యోజన కింద గ్యాస్ కనెక్షన్ పొందదలచిన వ్యక్తి కొన్ని అర్హతలు కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా లబ్ధిదారుల వయస్సు 18 ఏళ్లు నిండిన మహిళ అయి ఉండాలని, అదే ఇంట్లో మరే ఇతర కుటుంబ సభ్యుల పేరు పై మరొక గ్యాస్ కనెక్షన్ ఉండడానికి వీలు లేదన్నారు. దరఖాస్తుదారు పేద కుటుంబానికి చెందిన మహిళగా ఉండాలని, ఇందుకోసం నిరుపేద ధ్రువీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందన్నారు. అట్టి వారు తమ సమీపంలోని చమురు మార్కెటింగ్ కంపెనీ ఏజెన్సీ వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా నిరుపేద సర్టిఫికేట్, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాలని, దరఖాస్తు పరిశీలన తర్వాత అర్హత గల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్, స్టవ్, మొదటి సిలిండర్ రీఫిల్ ఇవ్వబడుతుందన్నారు.

### ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఎల్పిజి కనెక్షన్ల దశల వారి ధరల వివరాలిలా...

సిలిండర్‌కు బద్ధత డిపాజిట్ 14.2 కిలోల కు 1700, 5 కిలోల(ఎస్‌బిసి)కు 950, 5 కిలోల డిబిసికు 1900, ప్రెజర్ రెగ్యులేటర్ యొక్క సెక్యూరిటీ డిపాజిట్ 150, సురక్ష గొట్టం(1.2) 100, డిజిసిసి బుక్లెట్ -25, పంపిణీదారు ద్వారా తనిఖీ, సంస్థాపన, ప్రదర్శన డాక్యుమెంటేషన్‌కు 75 మొత్తము 2050 సిలిండర్‌కు బద్ధత డిపాజిట్ ఉంటుందన్నారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు కలప, బొగ్గు, కిరోసిన్ వంటి హానికర ఇంధనాల వాడకాన్ని మానిపించి ఆరోగ్యకరమైన వంట పద్ధతులకు మారేలా చేయడమేనని అన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు కోట్లాది మంది మహిళలు లబ్ధి పొందారని, రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎక్కువ కుటుంబాలకు ఈ సదుపాయాన్ని అందించేలా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని కుప్పం మండల పరిధిలో అర్హత గల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## కుప్పం టీడీపీలో మొదలైన జోష్

### కుప్పంలో వైసీపీకి షాక్.. టీడీపీలోకి భారీ చేరికలు

### సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ ఎఫెక్ట్ టీడీపీలోకి భారీగా చేరికలు

### 77 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలంలో వైసిపికి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల జోరు కొన సాగుతోంది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో కుప్పం మండల పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ ఆధ్వర్యంలో ఉర్ల ఓబనపల్లి పంచాయతి నుండి 50కుటుంబాలు, మోట్లచేను పంచాయతి నుండి 27 కుటుంబాలు మొత్తం 77కుటుంబాలు వైసిపిని వీడి.. తెదేపాలోకి చేరారు. పార్టీలో చేరిన అందరికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపి ఐఐసి డైరెక్టర్ ప్రేమకుమార్, టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, క్లష్టర్, యూనిట్ ఇన్చార్జిలు, శ్రీనివాసులు, శరవణ, సర్పంచ్ జెకె సంతోష్‌లు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ పంచాయతి పరిధిలో అందరూ సమన్వయంతో పనిచేయాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కుప్పంకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు తరతరాలకు నిలిచిపోతుందని, ఇప్పటికే వైసిపిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తిరస్కరించారని,





రాబోయే రోజుల్లో వైసిపి పార్టీ కను మరుగవుతుందని, ప్రజలందరూ అభివృద్ధి వైపు కలిసిరావాలని పిలుపుఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ ప్రతాప్, కడా మెంబర్‌లు సుగుణమ్మ, సతీష్, రామచంద్ర, నాయకులు సాంబశివం, వెడి, విభూషణ, బగిడి వెంకటేష్, వల్లియప్ప, కదిరప్ప, విజయకుమార్, మోహన్, పంచాయతీ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్చార్జిలు, కోబూత్, యూనిట్ ఇన్చార్జిలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**'సూపర్ సిక్స్' ఎఫెక్ట్ టీడీపీలోకి భారీగా చేరికలు...** స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కుప్పం తెలుగుదేశం పార్టీలోకి చేరికలు పెరుగుతున్నాయి. వైసీపీ పార్టీకి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా టీడీపీలోకి క్యూ కడుతున్నారు. దీంతో పార్టీలో జోష్ మ్నెదలైంది. ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో కుప్పం నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలోకి వలస బాటపట్టే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతుండటంతో వైసీపీ నేతలు ఖంగుతింటున్నారు. జగన్ అరాచక పాలనతో విసిగిపోయిన వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడి పెద్దఎత్తున తెలుగుదేశంలో చేరుతున్నారు. తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలు నచ్చి చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని భావించి, సైకిల్ ఎక్కుతున్నట్లు చెబుతున్నారు. గ్రామాలకు గ్రామాలుఖాళీ అవుతుండటంతో వైసీపీ నేతలు ఖంగుతింటున్నారు. వరస చేరికలతో కుప్పం తెలుగుదేశం పార్టీ కళకళలాడుతోంది. కుప్పం నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు అర్హులైనవారికి అమలు కావాలన్నా టీడీపీతోనే సాధ్యమని నమ్మి టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు.

## రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు

### ఏసీబీ అధికారులకు చిక్కిన క్యాష్ బ్యాగ్..?

### ఏసీబీ దాడుల్లో రైటర్లు పరార్!

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఏసీబీ అధికారి మల్లికార్జున నేతృత్వంలో రికార్డులను స్వాధీన పరుచుకొని భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతూ అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసినట్లు గుర్తించారు ,క్రయవిక్రయ పత్రాలు కూడా ఇక్కడే రిజిస్ట్రేషన్ జరుగుతున్న నేపథ్యంలో కొనుగోలుదారులను కూడా ఏసీబీ అధికారులు విచారణ చేశారు.



**ఏసీబీ అధికారులకు చిక్కిన క్యాష్ బ్యాగ్?...** రేణిగుంట సబజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో అదే సమయంలో ఓ మహిళ క్యాష్ ఉన్న బ్యాగుతో సబ్ రిజిస్టర్ ఆఫీసులోకి వచ్చినట్లు సమాచారం. అధికారుల తనిఖీలను గుర్తించి ఆ బ్యాగ్‌ను పక్కన పడేశారంట. ఏసీబీ అధికారులు గమనించి "ఈ బ్యాగ్ ఎవరిది?" అని ప్రశ్నించగా ఎవరూ సమాధానం ఇవ్వలేదు. చివరికి ఆ బ్యాగ్‌ను ఏసిబి అధికారులే స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

**ఏసీబీ దాడుల్లో రైటర్లు పరార్!...** రేణిగుంట సబ్ జిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు చేస్తున్న తరుణంలో పరిసర ప్రాంతాల్లోని ఉన్న డాక్యుమెంట్ రైటర్లు ఎక్కడా కనపడకపోవడం ఆసక్తికరంగా మారింది. రిజిస్ట్రేషన్ సమయాల్లో రద్దీగా ఉండే రైటర్లు ఆఫీసులు బుధవారం మూతపడిపోయాయి. పలు చోట్ల తాళాలు వేసిన ఆఫీసులు కనిపించడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఏసీబీ తనిఖీల భయంతో రైటర్లు పరారయ్యారని సమాచారం.



## విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించండి : ఈ ఈ



చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్: విద్యుత్ సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం జరుగుతోందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముని చంద్ర తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి మూడవ బుధవారాలు విద్యుత్ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని, ఫిర్యాదుదారులు తమ సమస్యలను తెలియజేసిన సత్వరమే పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నిర్వహించిన విద్యుత్ సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన నాలుగు ఫిర్యాదులను ఈ ఈ ముని చంద్ర స్వయంగా స్వీకరించారు. సత్వరమే పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఏ డి ప్రసాద్, రూరల్ ఏడి ఆనంద్, ఏఈ రాజా నాయుడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం అభివృద్ధి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో మాత్రమే సాధ్యం

– కెపిఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు




కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో మాత్రమే సాధ్యం అని కెపిఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు అన్నారు. కుప్పం మండలం ఉర్లబనపల్లి గ్రామ పంచాయతీకి చెందిన 110 మంది, మోట్లచెను గ్రామ పంచాయతీకి చెందిన 44 మంది , మొత్తం 154 మంది , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పానికి నిజమైన అభివృద్ధి తీసుకురాగల నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనని ఆయన అనుభవం, దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం పట్ల మాకు నమ్మకం ఉందని అందుకే ఆయన నాయకత్వంలో నడవాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతారాం, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, కుప్పం రెస్కో చైర్మన్ ప్రతాప్, టీడీపీ కుప్పం రూరల్ మండల అధ్యక్షులు రాజగోపాల్, మాజీ ఎంపీపీ సాంబ శివం, కడ అడ్వైజడ్ కమిటీ సభ్యులు రామచంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసులు, సంతోష్, వల్లిప్ప, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించే విధంగా అందరూ పని చేయాలి



రామకుప్పం, మేజర్‌న్యూస్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించే విధంగా అందరూ పని చేయాలని ప్రభుత్వ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రామకుప్పం మండల కేంద్రంలో ఉన్న రామకుప్పం మనేంద్రం పంచాయతీలలో సమన్వయ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించే విధంగా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని సూచించారు. వందకు వందశాతం కూటమి అభ్యర్థులను గెలిపించి ఈ విజయాన్ని సీఎం చంద్రబాబుకి కానుకగా అందించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందన్నారు. కుప్పం నియోజకవర్గ రైతుల కోసం హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుని నింపి నీటి కొరత లేకుండా చేసిన విషయాన్ని ప్రతి ఒక్కరు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామకుప్పం మండల అధ్యక్షుడు వెంకటరమణ, నాయకులు ఆనంద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మునుస్వామి, రామకుప్పం మండల నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించండి

-మంత్రి లోకేష్ కు ఏపీఈసీఈఏ విజ్ఞప్తి

తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్య,ఐటి, హెచ్ఆర్డి మంత్రి నారా లోకేష్‌ను ఏపీ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ్యం సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం మంత్రి నారా లోకేష్‌ను సచివాలయంలోని ఆయన చాంబర్ నందు అసోసియేషన్ నాయకులతో కలిసి వినతి



పత్రం అందజేశారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలుగా నిరంతరం పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ సిబ్బంది చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వాపో యారు. తాము రాష్ట్ర ప్రజలకు 24/7 నిరంతరంగా విద్యుత్ సేవలు అందించడానికి తమ ప్రాణాల సైతం ఫణంగా పెడుతున్నామన్నారు. హుద్ హుద్,తిత్లీ, మొమ్మ, గులాబ్ వంటి తుఫానులు,అలాగే కరోనా మహమ్మారి సమయంలో కూడా ప్రభుత్వ యాజమాన్యం దుర్భించిన ట్లుగా తమ సిబ్బంది విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు.ఆ విధంగా సేవలు దిస్తున్న తమకు శాశ్వత నియామకాలు లేవు,పనికి తగ్గ వేతనాలు అందలేదు ఇకనైనా మీరు స్పందించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని గ్రామబద్ధీకరించి శాశ్వత విధానంలో విలీనం చేయాలని, తగిన వేతన సవరణలు,ఆరోగ్య భద్రత పథకాలు,పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు ఉన్న తాత్కాలిక వ్యవస్థల్లో ఉన్న లోపాలను సవరించి సమగ్ర విధానాన్ని అమలు చేయాలని మంత్రి లోకేష్‌కి కోరారు.

## ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలి

: ఆర్డీఓ అనుపమ



కార్వేటినగరం మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల దినంపై వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని నగరి ఆర్డీఓ అనుపమ అన్నారు. కార్వేటినగరం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆమె బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినిత్యం కార్యాలయానికి వచ్చే సమస్యలన్నిటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం మిుటేషన్ సర్వే ఆదాయ కుల ధ్రువీకరణ పత్రం భూ సమస్యలు వంటివి వచ్చినన్నిటిని సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆమె స్థానిక వేణుగోపాల స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.

## యోగుల పర్వతంపై కార్తీక దిపోత్సవం



రామచంద్రపురం, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లాలోని యోగుల పర్వతంపై కార్తీక దీపం ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ చేతుల మీదుగా వెలిగించారు . సాయంత్రం 6 గంటలకు 1503 కిలోల ఆవు నెయ్యి,2000 మీటర్ల ఒత్తు, 6 అడుగుల రాగి ప్రమిదలో సుమారు 40 కిలోమీటర్లు కనిపించే మేరా కార్తీకదీపం ను వెలిగించారు . ఉదయం నుండి యోగుల పర్వతంపై ఉన్న శ్రీ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అలాగే సుబ్రహ్మణ్యం స్వామికి నాగదేవతలకు పూజలు చేశారు . ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు కొరకు పలువురిచే భజనలు చేశారు. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు యోగులు పర్వతం పైకి వచ్చే భక్తులకు దారి పొడుగునా త్రాగునీరు, పర్వతంపై నిత్య అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులందరూ ఈ యొక్క కార్తీక దీపం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్ కార్య నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్: శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా వేలాది భక్తులు వివిధ ప్రాంతాల నుండి శ్రీ సిద్దేశ్వర స్వామివారి దర్శనార్థం విచ్చేసి స్వామి వారికి అభిషేకం, పూజలు నిర్వహించారు. వేద పండితుల చే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము నిర్వహించడం జరిగింది. మహిళలు దీపారాధన చేశారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు భాస్కర్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలకోన చైర్మన్ జె.సోమనాథ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సి.రవీంద్ర రాజు, ఆలయ అర్చకులు ప్రసాద్ స్వామి, ప్రసన్న కుమార్, పాలక మండలి సభ్యులు జి.రాజన్న, సిరివేలు, రమేష్, ఎం.శశికళ, జి.రాజేశ్వరి, ఎన్.ఇందిరా, చెంగమ్మ, శోభా, కె.చలపతి, ఎం.ఈశ్వరయ్య, మాజీ ఆఫీషియో ఎ.సత్య ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

## ఆలయాల్లో భక్తుల రద్దీ

– పుట్టాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

– మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో ఊంజల సేవ

చంద్రగిరి, మేజర్‌న్యూస్: కార్తిక పౌర్ణమి సందర్భంగా చంద్రగిరి మండలంలోని ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. ముఖ్యంగా శివాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్తీక పౌర్ణమి సందర్భంగా శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా చంద్రగిరి పట్టణంలోని శ్రీ శ్యామలాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారి జామున నుంచి భక్తులు పెద్ద సంఖ్యలకు విచ్చేసి శివపార్వతులకు పూజలు చేశారు. భక్తుల రద్దీ నెలకొంది.



మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో : చంద్రగిరి గ్రామ దేవతగా విరాజిల్లుతున్న మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం అమ్మవారి ఆలయంలో ఊంజల సేవను నిర్వహించారు. ఊంజల సేవకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి మూలస్థాన ఎల్లమ్మకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా కార్తీక దీపోత్సవం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపోత్సవాన్ని ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో వేడుకగా చేపట్టారు. శివ కేశవులకు ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి శివరాత్రితో సమానంగా భావిస్తారని, విద్యార్థులు హిందు ధర్మాన్ని, పండుగల ప్రాశస్త్యాన్ని భావితరాలకు అందించే సారథులని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్తీక దీపాల వెలుగుల్లో అద్యంతం విద్యార్థుల శివనామ స్మరణతో కళాశాల ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి. ప్రియవర్ధన బాబు, వై.గంగాధర్ రావు, కె.కృష్ణ కిషోర్, డా.వి.ప్రసన్న లక్ష్మీ, డా.సి.ఎల్.చెన్నా రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర, హాస్టల్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక ప్రవచనంతోనే మానవాళి మనుగడ

– భక్తి పౌర్ణమి వేడుకల్లో మాతానందగిరి స్వామి సందేశం



రామచంద్రపురం, మేజర్ న్యూస్: కార్తిక పౌర్ణమి సందర్భంగా తిమ్మరాజుపల్లి శ్రీ శాంతి ఆశ్రమం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ఆధ్యా త్మిక వాతావరణంలో మతంగా మహా పీఠాధిపతి మాతానందగిరి స్వామి భక్తులకు ఆధ్యాత్మిక బోధన చేశారు. మానవజాతి మనుగడకు ధర్మం, శాంతి, సేవ అనే మూడు మూలాధారాలు అవసరమని స్వామి జీ పేర్కొన్నారు. మనిషి ఆలోచన శుభ్రమైతే ప్రపంచం పావనమ వుతుంది. ఆధ్యాత్మికత మనసును మలుస్తుంది, మనుగడను కాపాడుతుందని మాతానందగిరిస్వామి భక్తులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమాన్ని ఉభయదారులు ముమ్మిడి శ్రీదేవి–లీలాకృష్ణ దంపతులు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ ప్రాంగణంలో ఓం నమో నారాయణాయ, శివశివ శివాయ నమః ధ్వనులతో మార్మోగింది. అనంతరం ఉభయ దారులు పీఠాధిపతిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక ఆల్ ఇండియా కన్వీనర్ శ్యాం ప్రసాద్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ హైకోర్టు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పున్నారావు, శ్రీ శాంతి ఆశ్రమ ఆర్గనైజర్ వెంకట్ రెడ్డి, సూపరిం టెండింగ్ ఇంజనీర్ రిటైర్డ్ రాష్ట్ర అధ్యక్షులు సామాజిక సమర సత వేదిక మన్మధరావు, న్యాయవాది ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గరిక ముక్కుసుబ్బయ్య, రిటైర్డ్ ఆర్మీ ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుటుకుల జాషువా, నిర్మ లయానంద మోహన స్వామి, కరస్పాండెంట్ డాక్టర్ పెనుబాల ఇన్స్టి ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గీతాదేవి, ప్రముఖ గాయకులు పామూరు సుబ్రహ్మణ్యం, విరాళం ఇచ్చిన దాతలు, రైల్వే కాంట్రాక్టర్ మురళీ కృష్ణారెడ్డి, వికేట్ ఆర్ గ్యాస్ ఎండి మనోజ్ కుమార్ రెడ్డి, మన్మధరావు, సీఐయంత్ నాగరాజు తదితరులు, అనంతరం, భక్తులకు ప్రసాదం పంపిణీ చేయబడింది.

## 14లోపు డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లించాలి

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : ఎస్వీయూ పరిధిలో డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి పరీక్షల ఫీజు చెల్లింపు ఈనెల 14వ తేదీ లోపు చెల్లించాలని పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు. ఆయా రెండు సెమిస్టర్లలో పరీక్ష రాయదలచిన విద్యార్థులు నవంబర్ 14వ తేదీలోపు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా, నవంబర్ 18 వరకు అపరాధ రుసుంతో పరీక్ష ఫీజు చెల్లించాల్సి వుంటుందని తెలిపారు. విద్యార్థులు సంబంధిత కళాశాలలో పరీక్ష ఫీజులు చెల్లించి నమోదు చేసుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వాటంబేడు గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వాటంబేడు గ్రామంలో బుధవారం సూళ్లూరుపేట పట్టణంలో ఉన్న అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ సిబ్బంది పేదలకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం తడ ప్రభుత్వా సుపత్రి మెడికల్ అధికారి డాక్టర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామంలో సుమారు 50 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లవి, హరికృష్ణ, ఆశా వర్కర్లు, అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు సిబ్బంది పాల్గొన్నారు.



## దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** త్యాగరాజ వీదిలోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థ దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. బుధవారం ఇన్నర్ వీల్, ఆంధ్రమహిళా మండలి సహకారంతో పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రోహిణి దాతలుగా స్వర్ణమ్మ-పరమేశ్వరమ్మ వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు బి మాధురి, కార్యదర్శి లక్ష్మీ, పవిత్ర ఇంకా రెడ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన నూతలపాటి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ,విద్యా శాఖ మంత్రి,తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,మంగళగిరి నియోజకవర్గ శాసన సభ్యులు,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నార లోకేష్ ను మండలంలోని పెళ్లకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,తిరుపతి పార్లమెంట్ రైతు విభాగ కార్యదర్శి నూతలపాటి ప్రసాద్ నాయుడు ప్రజా దర్బార్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.మంత్రి నారా లోకేష్ టీడీపీ నేత నూతలపాటి ప్రసాద్ నాయుడును ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను, తాజా రాజకీయ విషయాలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు.



## ఈనెల 17న దీపోత్సవం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కోనేటి ఆవరణంలో నిర్వహిస్తున్న కార్తిక దీపోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదీ నిర్వహిస్తున్నట్లు జాగరణ సమితి సభ్యులు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పరిధిలోని హిందూ బంధువులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## మహాలక్ష్మి ఆలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**నగరి, మేజర్‌న్యూస్:** నింద్ర మండలం, కూనమరాజుపాళెంలో వున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం నాడు విశేష పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ఉదయాన్నే మహాలక్ష్మి అమ్మ వారికి, ఉత్సవ మూర్తులకు పంచామృతములతో శాస్త్రోక్తంగా అభిషేకము నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలతో అలంకరించి కర్పూర నీరాజనాలు సమర్పించారు. అనంతరం లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ లక్ష్మీ నారాయణ హోమం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో గీతా మందిర ఆశ్రమ పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానంద స్వామి పాల్గొన్నారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథా గానం, అన్నమాచార్య సంకీర్తనలు ఆలపించారు. సాయంత్రం ఆలయంలో దీపాలు వెలిగించారు. లక్ష్మీనారాయణులు ఊంజలసేవ నిర్వహించి సత్యనారాయణ వ్రతం జరిపారు. కార్యక్రమ ఉభయదారులు సత్య మెడికల్స్ డా.పరిమల వేలాయుధం ప్రసాదాలు వితరణ చేశారు.



## పుల్లూరులో కోటి సంతకాల సేకరణ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రమంతట కలిసి కోటి సంతకాలు సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కిలివేటి సంజీవయ్య, రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆదేశాలు మేరకు మండలంలోని పుల్లూరు గ్రామం నందు స్థానిక వైసీపీ సీనియర్ యువ నాయకులు బండి బాలు ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు.బుధవారం నాడు పంచాయతీ ప్రజలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు పాలనను వివరించి సంతకాలు సేకరించారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ఆటో డ్రైవర్లు బస్సు డ్రైవర్లు ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా నడపాలని సిఐ హనుమంతప్ప ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ అన్నారు. కార్వేటినగరం సర్కిల్ కార్యాలయంలో డ్రైవర్లకు ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలన్నారు దానికి సంబంధించిన రికార్డులు బస్సు కండిషన్ గా ఉండాలన్నారు. ట్రాక్టర్లకు ట్రక్కులకు ముందర వెనుక రేడియం స్టిక్కర్ కచ్చితంగా ఉండాలన్నారు. ఆటోలు పరిమితి నుంచి ప్రయాణికులని ఎక్కించుకోరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## లావణ్య కుటుంబీకులకు న్యాయం చేస్తాం ఎమ్మెల్యే అమరనాథరెడ్డి





**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీ చల్లావారిపల్లి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని లావణ్య కుటుంబీకులను పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి బుధవారం పరామర్శించారు. మూడు రోజుల క్రితం లావణ్య ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. పెద్దపంజాణి మండలం మారపల్లికి చెందిన హేమరాజు అనే యువకుని వేధింపులతోనే తమ కుమార్తె మృతి చెందిందని వారి కుటుంబీకులు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా చేసారు.ఈ విషయం పెను దుమారం రేపింది. దీనికి తోడు పోలీసులు కావాలనే కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని లావణ్య కుటుంబీకులు ఆరోపించారు.విషయం తెలుసుకున్న పలమనేరు ఎమ్మెల్యే బుధవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి లావణ్య స్వగ్రామం చల్లావారి పల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి పరామర్శించి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. విద్యార్థిని లావణ్య మృతి విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని భరోసా కల్పించారు. ఈ విషయమై త్వరగా పూర్తిస్థాయిలో విచారణ జరిపి భాద్యులపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, పెద్దపంజాణి మండల నాయకులు మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, రోజారెడ్డి, చలపతి,నాగిరెడ్డి, రుద్రమూర్తి, శంకర్, హరి, సోమురాజు, చంద్రతో పాటు పంచాయతీ నాయకులు మణి, మోహన,భూపతి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో డిజిటల్ నర్స్ సెంటర్ కార్యక్రమ సేవలను పరిశీలించిన సెంట్రల్ టీం, స్టేట్ టీం అధికారులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఏరియా ఆసుపత్రి టాటా సంజీవిని ,డిజిటల్ నర్స్ సెంటర్ ను విజిట్ చేసి క్షేత్రస్థాయిలో డిజిటల్ నర్స్ సెంటర్ కార్యక్రమ సేవలను సెంట్రల్ టీం, స్టేట్ టీం అధికారులు పరిశీలించారు.చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో బుధవారం రెండవ రోజు సి ఆర్ ఎం,సెంట్రల్ కమిటీ కుప్పం ఏరియా ఆసుపత్రి టాటా సంజీవిని ,డిజిటల్ నర్స్ సెంటర్ ను విజిట్ చేసి వారు చేస్తున్న ఆరోగ్య సేవలను అడిగి తెలుసుకుని పరిశీలన చేశారు.దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే ప్రజలు గుండె వ్యాధులు, క్యాన్సర్లు, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, మొదలు వ్యాధులకు ఇస్తున్న సేవలను, అంటు వ్యాధులకు ఇస్తున్న సేవలను, మాతశిశు సంరక్షణకు చేస్తున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశవులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో డిజిటల్ నర్స్ సెంటర్ కార్యక్రమం యొక్క సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఏరియా హాస్పిటల్ లోని వివిధ వార్డులను తనిఖీ చేసి ఎక్విప్మెంట్ మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మనం చేసే ప్రతి సేవ క్వాలిటీగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ ఎల్విఎస్ హెచ్ దేవి, డాక్టర్ నిర్మల గ్లోరీ, డాక్టర్ సుబ్రహ్మణ్యం సెంట్రల్ టీం, స్టేట్ టీం అధికారులు పాల్గొన్నారు.





## అవగాహనతోనే క్యాన్సర్ నివారణ సాధ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మారిన జీవనశైలి ఆహారపు అలవాట్లతో మానవాళి క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని, అవగాహనతో క్యాన్సర్ వ్యాధి నివారణ సాధ్యమని శ్రీవెంకటేశ్వర క్యాన్సర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డా.పి.నాగేశ్వర రెడ్డి తెలిపారు. పద్మావతి మహిళా వర్సిటీ అప్లైడ్ మైక్రోబయాలజీ విభాగంలోని "సూక్ష్మ వీక్షణ" విద్యార్థి యూనిట్, మైక్రోబయాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, ఎన్.ఎస్.ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా బుధవారం సవేరి సెమినార్ హాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్తన క్యాన్సర్, గర్భాశయ ద్వార క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ క్యాన్సర్ కారణాలు, ప్రారంభ లక్షణాలు, స్తన స్వీయ పరీక్ష ప్రాముఖ్యత, స్క్రీనింగ్ పరీక్షల అవసరం గురించి వివరించారు. మహిళల్లో స్తన, గర్భాశయ ద్వార క్యాన్సర్ పై శాస్త్రీయ అవగాహన కల్పించి, ప్రారంభ దశలో స్క్రీనింగ్ అవసరాన్ని తెలియజేశారు. ప్రొ.పి.సువర్ణలతా దేవి, ప్రొ.చంది ఎం.కుమారి, ప్రొ.పి.ఉమా మహేశ్వరిదేవి, ప్రొ.ఆర్. జయమధురి, డా.ఎం.వాణి, డా.కె.జ్ఞానేశ్వరి, డా.కె.రుక్మిణి 90 మంది అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రం తనిఖీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని శంకర్రాయలపేట అంగన్వాడీ కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ బుధవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బిసి రెసిడెన్షియల్ (బాలికలు) పాఠశాలను, ఓవర్ హెడ్ ట్యాంక్, విలేజ్ హెల్త్ క్లినిక్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్‌తో పాటు ఏ డి ఏ పుంగనూరు శివకుమార్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ, మండల వ్యవసాయ అధికారి హేమలత, పంచాయతీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పనపాకంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** 'చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మండలం లోని పనపాకం పంచాయతీలో జరిగే కోటి సంతకాల సేకరణలో పాలు పంచుకున్నారు. పనపాకం పంచాయతీ పరిధిలోని పనపాకం పేట గ్రామంకు ఆనుకుని వున్న దళితవాడలో జరిగే కోటి సంతకాల సేకరణలో బుధవారం పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్థానికులతో మాట్లాడారు. కోటి సంతకాల సేకరణ ఎందుకు జరుగుతోందన్న విషయాలు తెలియపరచి స్వచ్ఛందంగా సంతకాలు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలతో పాటు వాటికి అనుబంధంగా వచ్చే ప్రభుత్వ ఆసుపత్రులను కూడా 66ఏళ్ల పాటు ప్రయివేటు వ్యక్తులకు అప్పగించేయడం దుర్మార్గమన్నారు. ఇంతపెద్ద ఎత్తున ప్రజలకు చెడు చేసేలా కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే దానిని రాజ్యాంగ బద్ధంగా అడ్డుకోవడానికి జగనన్న కోటి సంతకాల సేకరణకు పిలుపునిచ్చారన్నారు. అనంతరం స్థానికులు ఒక్కొక్కరుగా తమ సంతకాలు పెట్టి ప్రజా ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ వెంకటరత్నం, చెంగల్రాయులు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ వరలక్ష్మి, రెడ్డెప్ప, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు అజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జాతీయ కరాటే పోటీలలో విద్యార్థులు ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల ఒకటి రెండు తేదీలలో మైసూర్ వేదికగా జరిగిన 28వ జాతీయ కరాటే పోటీలలో తిరుపతికి చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 16 మెడల్స్ సాధించారు. ఈ మేరకు బుధవారం శాప్ చైర్మన్ రవి నాయుడును వారి కార్యాలయంలో ప్రతిభ చూపిన విద్యార్థిని ఆయన సత్కరించి అభినందనలు తెలియజేశారు. క్రీడాకారులు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇందులో తిరుపతి కరాటే అసోసియేషన్ సభ్యులు డి.ఎస్.నాయుడు, రెంచి వెంకటేష్, భువనేశ్వర్, జిల్లా డిఎస్డివో శశిధర్ ఉన్నారు.



# తిరుమలలో వైభవంగా కార్తీక పౌర్ణమి గరుడసేవ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో బుధవారం రాత్రి కార్తీకపౌర్ణమి గరుడసేవ వైభవంగా జరిగింది. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.

**గరుడ వాహనం-సర్వపాప ప్రాయశ్చిత్తం....** పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియచెబుతున్నాడు. ఈవాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.









## కారుతో సహా 5 ఎర్రచందనం దుంగలు స్వాధీనం... తమిళ స్మగ్లర్ అరెస్టు

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** కారుతో సహా 5ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లర్‌ను అరెస్టు చేసినట్లు భాకరాపేట రేంజ్ అటవీక్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ తెలిపారు. ఎర్రచందనం పింఛ ప్రాంతం నుండి యల్లమంద మీదుగా వేలూరుకు ఎర్ర చందనం అక్రమ రవాణా అవుతోందని అందిన రహస్య సమాచారం మేరకు భాకరాపేట రేంజ్ అటవీ సిబ్బందితో కలసి ఉస్తికాయలపెంట బీట్ పరిధిలోని యల్లమంద వద్ద కాపు కాస్తుండగా అటుగా వచ్చిన కారును అదుపులోకి తీసుకొని అందులోని తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన అజిత్ కుమార్ మురళి అను స్మగ్లర్ ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. కారుతో సహా 5 ఎర్రచందనం దుంగలు అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. కారుతో సహా ఎర్రచందనం విలువ సుమారు రూ.5లక్షలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓలు వై.రాజేష్ కుమార్, ఎం.సదా శివయ్య, సి.ప్రదీప్ చంద్, సి.రవి, జె.బి.నిఖిల్, డ్రైవర్‌లు హెచ్.శంకర్, ఎన్.రోహిత్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

# క్రీడా రంగానికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే ఆరణి

**చదువుతోపాటు క్రీడా రంగంలో రాణించాలి**
**శాప్ ఛైర్మన్ రవి నాయుడు పిలుపు**
**క్రీడలతోపాటు విద్యకు రాష్ట్ర ప్రభుత్వం సమాన ప్రాధాన్యత : తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో క్రీడా రంగానికి కుటమి ప్రభుత్వం పెద్దపెట్ట వేస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బాట్మెంటన్ అండర్ 17 బాల, బలికల క్రీడా పోటీలు 2025-26 శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు నవంబర్ 5వ తేదీ నుంచి నవంబర్ 7వ తేదీ వరకు రాష్ట్రస్థాయి అండర్ 17 క్రీడాకారుల మధ్య నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆరణి క్రీడల కోసం ప్రభుత్వం కోట్లలో విచ్చుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చదువుతో సమానంగా క్రీడలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. ఈ పోటీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన యువ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునే అద్భుతమైన వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావనలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కేవిఎన్ కుమార్, జిల్లా డిఎస్డివో శశిధర్, జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, హరి, సుభాష్, కీర్తన, అలాగే కూటమి నాయకులు, తిరుపతి స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ శాఖ ఒక కుటుంబం... హోంగార్డులకు చేయూత : ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ సిబ్బందికి సంక్షేమం, ఆత్మబలం, మానవతా విలువలను ప్రతిబింబిస్తూ ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మరో స్ఫూర్తిదాయక ఉదాహరణ నిలిపారు. ఇటీవలి కాలంలో మరణించిన ఐదు మంది హోంగార్డుల కుటుంబాలకు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 21 మందిసిబ్బందికి ఎస్పీ స్వయంగా ముందుకొచ్చి రూ.2లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మరణించిన హోంగార్డుల కుటుంబాలకు రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సిబ్బందికి రూ.10వేలు, రూ.5వేలు చొప్పున వైద్య చికిత్స కొరకు చేయూత అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ "పోలీస్ శాఖ ఒక కుటుంబం.. ప్రతి సిబ్బంది మన కుటుంబ సభ్యుడే. ఎవరికైనా కష్టాలు ఎదురైతే అందరం కలసి అండగా నిలవాలి. మన సహోద్యోగుల బాధ మన బాధగానే భావిస్తూ, వారికి అన్ని విధాల సహాయం అందించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుంది. ఏ సిబ్బంది అయినా ఇబ్బంది ఎదుర్కొంటే వెంటనే తెలియజేయాలి," అని పేర్కొన్నారు. ఎస్పీ ఈ మానవతా చర్య జిల్లా పోలీస్ సిబ్బందిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, "సేవ-సమర్పణ-సహచర్యం" అనే పోలీస్ విలువలను మరింత బలపరచింది. హోంగార్డుల సేవలను స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు చేయూతనిచ్చిన ఈ చర్య పోలీస్ కుటుంబంలోని అనుబంధం, మానవత్వం, సేవాస్ఫూర్తిని ప్రతిబింబిస్తోంది. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ డిఎస్పి చిరంజీవి , ఏవో సురేష్ కుమార్, ఆర్ఐ హరికృష్ణ వెల్ఫేర్ హోంగార్డ్స్ పాల్గొన్నారు.



# కపిలేశ్వరాలయంలో వైభవంగా అన్నాభిషేకం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీకపిలేశ్వర స్వామివారి ఆలయంలో నవంబరు 5వ తేదీన కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా వైభవంగా అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఉదయం 2 గంటలకు సుప్రభాతంతో మేల్కొలిపి, 2.30నుంచి 4.30 గంటల వరకు అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేపట్టారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు భక్తులకు అన్నలింగ దర్శనం కల్పించారు. సాయంత్రం 6 నుంచి 7 వరకు ఏకాంతంగా అన్నలింగ ఉద్వాసన చేపడతారు. శుద్ధిఅనంతరం రాత్రి7.30 నుండి 8.30వరకు సుగంధద్రవ్య అభిషేకం ఏకాంతంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116


ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## గాయపడిన విలేఖరిని పరామర్శించిన ప్రభుత్వ విప్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆర్ కె వి బి పేట గ్రామానికి చెందిన గంగాధర నెల్లూరు నియోజవర్గం సీనియర్ రిపోర్టర్ మోహన్ దాస్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ రిపోర్టర్ మోహన్ దాస్ ఆయన స్వగ్రామంలో పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెంగల్రాయాదవ్, రాజేంద్ర రెడ్డి,హేమంత్ రెడ్డి, చంద్రమౌళి రెడ్డి, రవి యాదవ్, ఎమ్మెల్యే అన్న రాజా, తిరుమలనాద్, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో జాతీయ సదస్సు

**– తరువాత తరానికి కృత్రిమ మేధస్సు కల్పిన పై చర్చ**

**చంద్రగిరి మేజర్‌న్యూస్ :** మోహన్ బాబు యూనివర్సిటీ, తిరుపతిలో నవంబర్ 5 నుండి 7, 2025 వరకు జరుగుతున్న 7వ అంతర్జాతీయ సదస్సు “శక్తి, నియంత్రణ, కంప్యూటింగ్ ఎలక్ట్రానిక్ వ్యవస్థలు ప్రారంభమైంది. ఈ సదస్సు “తరవాత తరానికి కృత్రిమ మేధస్సు పై అవగాహన కలిగించటం”. ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ నిర్వహించారు .స్పార్కునెక్ట, ఎలెక్ట్రికల్స్, భవిష్య ఇరిగేషన్, సంస్థలు స్పాన్సర్ చేసాయి. ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో తిరుపతి ఐఐటి కళాశాల అధ్యాపకులు డా. అభిషేక్ కుమార్ ఝా విద్యుత్ వ్యవస్థల్లో కృత్రిమ మేధస్సు మరియు డేటా విశ్లేషణ సమన్వయంపై ప్రసంగించారు.త్రిచీ ఎన్ఐటి అధ్యాపకులు డా.పి. రాజా మాట్లాడుతూ, పునరుత్పత్తి శక్తి వ్యవస్థలలో తెలివైన నియంత్రణ వ్యూహాల ప్రాముఖ్యతను వివరించారు. చెన్నై ఆర్డి ఐ వి డబ్ల్యూ ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ మి.జి. మహేశ్ కుమార్ మాట్లాడుతూ, చెన్నై, పరిశ్రమ–విద్యాసంస్థల భాగస్వామ్యం ద్వారా స్థిరమైన ఆవిష్కరణలను వేగవంతం చేయాలనే అంశాన్ని తెలియజేశారు. శ్రీ చరణ్ లక్కరాజు, మాట్లాడుతూ, స్టూడెంట్ ట్రైబ్, విద్యార్థులను ఉత్సాహపరుస్తూ, శక్తి రంగంలో ఆంత్రప్రెన్యూర్షిప్ , డిజిటల్ ఇన్నోవేషన్ ప్రాముఖ్యతను వివరించారు. స్మార్ట్ పవర్ నెట్వర్క్స్ ఏఐ ఆధారిత లోప నిర్ధారణపై తన అనుభవాలను పంచుకున్నారు.



## మాజీ ఎమ్మెల్యే జయదేవ నాయుడును సన్మానం

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే జయదేవనాయుడు జన్మదిన వేడుకల్లో చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. బుధవారం జయదేవ నాయుడు జన్మదినం కావడంతో పాకాల పట్టణంలోని శ్రీ సత్యమ్మగుడి వద్దనున్న జయదేవ నాయుడు ఇంటికి వెళ్లిన మోహిత్‌రెడ్డి జయదేవ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



శాలువతో సత్కరించి ఆయన చేత కేక్ కట్ చేయించారు. ఈ జన్మదిన వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో పాటు పాకాల మండలంకు చెందిన వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ చేపట్టాలి : కామిరెడ్డి

**– పాలచురులో ప్రజా ఉద్యమం కార్యక్రమం**
**– ముఖ్య అతిధులుగా పాల్గొన్న కామిరెడ్డి**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ కార్యక్రమం ఉద్యమంలా చేపట్టాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి నెల్లూరు వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య ఆదేశాలు మేరకు మండలంలోని పాలచురు,అనకవోలు,కలవకూరు గ్రామం నందు వైసీపీ సీనియర్ నాయకులు మద్దాల సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన మోసపూరితంగా సాగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆరోపించారు.గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కేంద్రంతో పోరాడి 17 మెడికల్ కళాశాలను తీసుకువస్తే, వాటిని కుట్ర పూర్వకంగా ప్రవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు పన్నాగం పడుతున్నారని విమర్శించారు. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసేందుకు తెగబడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి గతంలో విద్య వ్యవస్థలు అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ , నాడు నేడుతో పాఠశాల రూపురేఖలను మార్చారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడినట్లు గతంలో లేవన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్నదాతలు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. అనంతరం మూడు పంచాయతీల నందు కోటి సంతకాల సేకరణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వినర్ ఒబ్బు వెంకటరత్నం,ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దాల కీర్తి కిరణ్ రెడ్డి,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్లు మోహన్,యువజన విభాగ అధ్యక్షులు సాగి జితేంద్ర నాయుడు,అనకవోలు సర్పంచ్ చెంచురామయ్య, నాయకులు దువ్వూరు సతీష్ రెడ్డి,పెళ్లూరు అనిల్ రెడ్డి,బండి బాలు, అట్ల కృష్ణయ్య, శ్రీపురం మునిరాజ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**కుప్పం,మేజర్ న్యూస్:** ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని 20వార్డు కౌన్సిలర్, క్లస్టర్ ఇంచార్జ్ సోము శేఖర్ కోరారు.కుప్పం మున్సిపల్ పరిధిలోని 20 వార్డు నందు భవ్య హెల్త్ సర్వీసెస్ వారు యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ ఆధ్వర్యంలో



సచివాలయం 3 నందు బుధవారం ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్త పరీక్షల శిబిరంలో 47 మంది పరీక్షలు చేసుకొన్నట్లు తెలిపారు.ఈ ఉచిత రక్త పరీక్షా శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని 20 వార్డు కౌన్సిలర్, క్లస్టర్ ఇంచార్జ్ సోము శేఖర్ కోరారు.ఈ కార్యక్రమంలో,మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, 18 వార్డ్ కౌన్సిలర్ జాకీర్ అహ్మద్, 19 వార్డ్ కౌన్సిలర్ దాము, 21 వ వార్డ్ కౌన్సిలర్ ఎం.ఆర్.సురేష్, యూనిట్ ఇంచార్జ్, ఆర్ఆర్ రవి,రాష్ట్ర కార్యదర్శి పి.గోపినాథ్,మాజీ ఎఎంసి చైర్మన్ సత్యేంద్రశేఖర్, డాక్టర్ వెంకటేష్, కో యూనిట్ నాను, రెస్కో డైరెక్టర్ శివ,గంగమ్మ గుడి డైరెక్టర్ జయరాం, నరేష్, 20 వ వార్డ్ అధ్యకులు శ్రీధర్,బూత్ కన్వీనర లోకేష్, శ్రీకాంత్,సతీష్ , ఉపేంద్ర, కరుణ, నాయుడు, తెలుగుదేశం పార్టీ మహిళలు,తెలుగుదేశం పార్టీ నాయకులు మంజు, బాలాజీ, రాము, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన : టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని సికేపల్లి పంచాయితీ గొల్లపల్లి గ్రామంలో సి నాగమణి రైతుకు సంబంధించిన శ్రీ నాగాలమ్మ బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని బుధవారం ఉదయం 10 గంటలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయ సహకారాలతో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా మన మండలంలో ప్రతి పంచాయతీలోనూ ఒక బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ప్రతి ఒక్క రైతు రసాయనక ఎరువులకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయంగా పశువుల, ప్రకృతి వనరులతో సహజ సిద్ధంగాతయారు చేసే ఇన్పుట్స్ వినియోగించాలని సూచించారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్సి సెంటర్ యజమాని సి . నాగమణి మాట్లాడుతూ తిరుపతి జిల్లా డిపిఎం ఏ . షణ్ముగం ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవ ఉత్ప్రే రకాలు ఘనజీవామృతం, ద్రవ జీవమృతం, పంటలో తెగుళ్ళకు నివారణకు వాడే కషాయాలు దశపర్ని, బ్రహ్మాస్త్రం, వావిళ్ళకు, వేప గింజల ద్రావణం. పంట ఎదుగుదలకు, దిగుబడి కి వినియోగించే పంచగవ్య, పుల్లటి మజ్జిగ, చేప బెల్లం ద్రావణం ప్రతి ఒక్కటి ఈ



కేంద్రంలో లభించునని తెలిపారు. దేశీయ విత్తనాలు, పిఎండిఎస్ కిడ్స్, వ్యవసాయ పరికరాలు అందుబాటులో తెచ్చామన్నారు. భావితరాల మనుగడ కొరకు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తేనే భూమి ఆరోగ్యం, మన అందరి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత, సంఘమిత్ర మునీశ్వరి, గ్రామస్తులు కుప్పారెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాగమ్మ, లాలమ్మ, సుమతి, నాగరాజు,కపిలేశ్వరయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, డ్వాక్రా మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో అన్నాభిషేకం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివ స్వామి ఆలయంలో ఆర్థిక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయం అన్నాభిషేకం పూజా కార్యక్రమం కందుకూరి భూపతి రెడ్డి వారి కుమారులు బాలచంద్రన్,జయశంకర్ రెడ్డి, కిరణ్ ప్రసాద్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం



జరుగును. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, ఉపాధ్యక్షులు కృష్ణస్వామి రాజు, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, ఉప కోశాధికారి ప్రసాద్ యాదవ్,సుబ్బరాయల్ యాదవ్, సంతానం గోవిందస్వామి, మునుస్వామి, రమేష్ రెడ్డి, భక్తులు వాసుదేవ రెడ్డి, దేవేంద్ర పిళ్లై, రాజకుమార్, పూజారులు రవికుమార్, సుమన్ భక్తుల అధిక పాల్గొన్నారు.




## వాకాడులోని శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో టిడిపి నేత విజయ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**- పంట్రంగం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు**

**వాకాడు, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం వాకాడు మండలంలోని పంట్రంగం గ్రామంలోని పాండురంగేశ్వర స్వామి, నాగేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. తూపిలి పాలెం బంగాళాఖాతం సముద్రంలో మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో స్నానాలు చేసి పూజలు చేపట్టారు, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయి ప్రసాద్ సూచనల మేరకు మెరైన్, వాకాడు పోలీసులు సముద్రం వద్ద పక్క ఏర్పాటు చేయగా ఎలాంటి అవతకులు జరగకుండా నిర్వహించారు, పంట్ర%శీ%గం పాండురంగ స్వామి దేవాలయంలోని భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు, ఆలయంలోని సర్పంచ్ కిషోర్ కుమార్ ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు, పాండు రంగా స్వామి ఆలయంలోని తాసిల్దార్, ఎంపీడీవోలు సందర్శించి భక్తులకు ఇబ్బందుల కలగకుండా సలహాలు చూసిన అందజేశారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా సముద్రం బీచ్లలో మహిళలు సందడి చేశారు, సముద్ర తీరం వద్ద పూజలు నిర్వహించారు.




## చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయండి - ఎంఆర్పిఎస్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై జరిగిన సంఘటనపై నవంబర్ 17 చలో ఢిల్లీ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి భారీగా తరలివెళ్లాలని ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఇన్చార్జ్ దేవదాసు మాదిగ, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఇర్ల రాజా మాదిగ పిలుపు నిచ్చారు. దళితులు ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునే లక్ష్యంకై, న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కాపాడుకునే ధ్యేయంకై, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే ఆశయ సాధనకై, సమరానికి సిద్ధం కావాలి. నియోజకవర్గం ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్క ఎమ్మార్పీస్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఇర్ల. రాజా మాదిగ, శ్రీకాళహస్తి నియోజవర్గం ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు మన్నేపల్లి ఈశ్వర్ మాదిగ, తొట్టంబేడు మండల అధ్యక్షులు కాపులురి బాలు మాదిగ, శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు పాలూరి వెంకట ముని , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గాదిపాకుల యతేష్ , బాలరాజు, గాదిపాకుల మోహన్, జగదీష్, ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ప్రాణం ఉన్నంతవరకు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**-పేదలు,అభివృద్ధి,సంక్షేమమే నా అజెండా**
**-కొత్తగా పార్టీలోకి వచ్చినవారు పెత్తనం చేస్తామంటే సహించేది లేదు**
**- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్**

**చిట్టమూరు మేజర్న్యూస్:** ప్రాణం ఉన్నంతవరకు కార్యకర్తలకు అండగా ఉంటానని,పేదలు,అభివృద్ధి, సంక్షేమమే తన అజెండా అని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ స్పష్టం చేశారు.బుధవారం చిట్టమూరులో ఆ పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. మండలంలోని పలువురు వైయస్సార్సీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు,కార్యకర్త లకు తెదేపా కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టమూరు నుండి పార్టీలో చేరిన మేరిగల మధుసూదన్ యాదవ్ రాజకీయ చాణుక్యుడని, మండల రాజకీయాలను పుణికిపుచ్చుకున్న రాజకీయ నాయకుడని,ఆచితూచి అడుగేసే మేధావిగా ప్రశంసలతో ముంచెత్తిన ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీలోకి మధుయాదవ్ ఆలస్యంగానైనా రావడం శుభపరిణామన్నారు.నిత్యం ప్రజాభివృద్ధి కాంక్షించే,ప్రజా నాయకుడు, పేదల పక్షపాతి వాకాటి వేణురెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలతో పార్టీలోకి రావడంతో జక్కలవానిపల్లి పంచాయితీలో తెలుగుదేశం పార్టీకి ఇక తిరుగులేదన్నారు.మల్లాం నుండి వెంకటసుబ్బారెడ్డి,కోగిలి నుండి తీపలపూడి శ్రీనివాసులు,పలు పంచాయితీల నుండి పెద్ద ఎత్తున నాయకులు,కార్య కర్తలు తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషమన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం ఉంటుందన్న ఎమ్మెల్యే కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డ కార్యకర్తలు,నాయకులను కలుపుకుని పోవాలన్నారు.పేద, సామాన్య,మధ్యతరగతుల వారి అండతో ఎమ్మెల్యే గెలిచిన తాను పాత క్యాడర్ ను ప్రాణమున్నంత వరకు విడిచి పెట్టనని,కొత్తగా పార్టీలోకి వచ్చేవారిని కలుపుకొని పనిచేయాలన్నారు.పార్టీ కేడర్ను కొత్తగా వచ్చిన వారు ఇబ్బంది పెడితే సహించేది లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రతి కార్యకర్తకు అందుబాటులో,కష్టంలో తోడుగా ఉంటానని తన దృష్టికి వచ్చిన ప్రతి కార్యకర్త సమస్యను పరిష్కరించానన్నారు.ఎన్నికలు ఏవైనా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో న్యాయబద్ధంగా జరుగుతాయని, వైఎస్సార్సీపీ హయాంలో లాగా దౌర్జన్యాలు,దమనకాండలు ఉండవని గుర్తుంచుకుని నేతలు అందరూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమై సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇతర దేశాలలో పర్యటించి దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి, పరిశ్రమలు నెలకొల్పడంలో ఆయన చొరవ అనన్య సామాన్యమన్నారు. యువ నాయకుడు లోకేష్ బాబు నిరుద్యోగులకు డీఎస్సీతో 6900 టీచరు ఉద్యోగాలను భర్తీ చేసి చూపించారన్నారు.ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని వారు పసలేని ఆరోపణ చేస్తున్నారన్నారు.అవినీతి,అక్రమాలకు పాల్పడ్డ వైయస్సార్సీపీకి పుట్టగతులు ఉండవని,ఆ పార్టీ ముగిసిన అధ్యాయమని విమర్శించారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు శివ కోటారెడ్డి మాట్లాడుతూ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రియాశీలకు పనితీరు కనబరిచి అన్ని పంచాయతీలు,ఎంపీటీసీలు,ఎంపీపీ, జడ్పిటిసిల పదవులను చేజిక్కించుకోవాలని దీనిపై తాను ప్రత్యేకంగా దృష్టి సారించి పని చేయనున్నట్లు తెలిపారు.సీనియర్ నాయకులు దువ్వూరు మధురెడ్డి మాట్లాడుతూ పార్టీ,నామినేటెడ్ పదవులలో మండలంలోని బీసీ,అణగారిన సామాజిక వర్గాల వారికి ప్రాధాన్యం కల్పించి కట్టబెట్టాలని కోరగా ఇప్పటికే మల్లాం,చిట్టమూరు పీఏసీఎస్ పదవులను బిసి సామాజిక వర్గాలకు కేటాయించినట్లు తెలిపిన ఎమ్మెల్యే బీసీల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని,బీసీల పునాదిపై పుట్టిన పార్టీ తెలుగుదేశం అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ, ఎల్లసిరి మంజులమ్మ,నాయకులు వెదన పర్తి రాజగోపాల్ రెడ్డి,కామిరెడ్డి సునీల్ రెడ్డి,మారంరెడ్డి జనార్దన్ రెడ్డి,నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,బసివిరెడ్డి కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి,గిరిబాబు నాయుడు,ఎస్కే రషీద్,దొడ్డగ వెంకట రమణయ్య,బాబు నాయుడు,గోపాల్ నాయుడు, కాపులూరు చెంచురామయ్య ఆచారి, కల్లూరు మణి,నరమాల శ్రీహరి,బషీర్, బందిలి అంకయ్య పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## వేంకటేశ్వరస్వామి పాలకమండలి ప్రమాణం

**గూడూరు, మేజర్న్యూస్:** ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారం ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్కుమార్ ఆద్వర్యంలో నిర్వమించారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో పాలకమండలి ఛైర్మెన్గా శ్రీకంఠి రామ్మోహన్రావు, సభ్యులు పెప్పళ్ల అమరయ్యానాయుడు, గోపాల్ మరి కొందరు సబ్యులుగా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి ఎపుడూ ఉంటుందని పేర్కొన్నారు. అంతకు మునుపు ఆలయ పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు ఎంఎల్ఏకి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్ఏక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందచేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో శీలం కిరణ్కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, ఎల్లశిరి గోపాల్రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక పౌర్ణమి నాడు అంధకారంలో అర్ధనారీశ్వరాలయం

## మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆగ్రహం.. ఈవోపై కమిషనర్ కు ఫిర్యాదు..

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** శ్రీకాళహస్తి పట్టణం కార్తీక పౌర్ణమి నాడు శ్రీ అర్ధనారీశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అక్కడి పరిస్థితులు చూసి తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మహిళలు అధిక సంఖ్యలో వచ్చే కార్తీకమాసం నాడు స్వామి ఆలయంలో కనీసం విద్యుత్తు సరఫరా కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. శ్రీకాళహస్తి పట్టణం పరిధిలో ఉన్న శివాలయానికి చియ్యవరం గ్రామ నుండి విద్యుత్ సరఫరా ఇవ్వడం అందులో ఇవాళ విద్యుత్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామీ ఆలయానికి వెళ్లే రోడ్డు సరిగ్గా లేక అక్కడికి వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జారిపడటం చూస్తుంటే ఈ పాపంకి కారకులైన వారిని శివయ్య కఠినంగా శిక్షిస్తాడని అన్నారు. స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పదివేల లోడ్లు ఇసుక దోచుకుని కనీసం 10 లోడ్లతో కూడా స్వామివారి ఆలయం రోడ్లు వేయాలనిపించలేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి అనుబంధం ఆలయాలుపై శ్రద్ధ లేని ఈవో దేవస్థానం ఏసి రూమ్ లో కూర్చుని కలెక్షన్లకే పరిమితమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శివయ్య భక్తులు మనోభావాలు దెబ్బతీస్తున్న దేవస్థానం ఈవో దీనిపై 24 గంటల్లో సమాధానం చెప్పాలని లేకుంటే ధర్నాకి దిగుతానని హెచ్చరించారు. ఈవో టి బాపిరెడ్డి వ్యవహార శైలిపై డైమండ్ కమిషనర్ తో ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉత్తరాజి సర్వణ కుమార్, కంట ఉదయ్ కుమార్, కొల్లూరు హరి నాయుడు, టైలర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అర్ధనారీశ్వరుడు ఆలయం వద్ద నిరసన తెలియజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు



## వైభవంగా అరుణగిరి క్షేత్రంలో కార్తీక దీపోత్సవం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలో అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కొండ మల్లీశ్వరి స్వామి ఆలయం ఎదుట కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పురోహితులు శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వేదమంత్రాల తో వైభవంగా నిర్వహించారు. భక్తులు శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని తిలకించి పులకరించిపోయారు. అనంతరం కొండ చుట్టు ప్రదర్శన నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివపార్వతులను దర్శించుకున్నారు. కోలాటాలు, భజనలతో ఆలయం శివనామ స్మరణతో మారు మ్రోగింది. ఆలయ కార్య నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండ చుట్టు ప్రదర్శనకు వేలాది మంది భక్తులు తరలిరావడంతో అరుణగిరి క్షేత్రం జనసంద్రంగా మారింది.



## ఉచిత పశువైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం.రాజు



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గం, గుడుపల్లి మండలం పెద్ద బజనవాడ పంచాయితీలోని జేకే పల్లి గ్రామంనందు "రాష్ట్రీయ గోకుల్ మిషన్ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో " పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం పాడి రైతుల అవగాహన సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఎం. రాజు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాడి ఆవులకి పశు గర్భకోశ వ్యాధుల చికిత్సచేసి తగిన మందులు మినరల్స్ మిక్చర్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అన్ని ఆవులకు పిడుదుల మందు పిచికారి, నట్టల నివారణ చేయడం జరిగినది అని తెలిపారు. జి.ఎం.రాజు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గం లోనీ పాడి రైతుల కోసం రూ 1400/- విలువ చేసే పెయ దూడల కృత్రిమ గర్భధారణ వీర్యంను ఉచితంగా అందిస్తున్నారని దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వచ్చే నెల నుండి 50% సబ్సిడీ ద్వారా దాణా కూడా వస్తుందని తెలిపారు. కుప్పం లో ఒక్క సంవత్సరంలోనే ఎసిఇ డైరీ, మదర్ డైరీ , శ్రీజ డైరీ లు కూడా నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకొచ్చినారు అని చెప్పారు. ఇప్పుడు రోజుకి 5 లక్షల లీటర్ల వస్తున్న పాలను 10 లక్షల లీటర్లు చేయాలని చేసే విధంగా పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. రెడ్డి కుమారి, ఎ డి డాక్టర్ కె. చంద్ర శేఖర్, పశు వైదులు,గుడుప్లలి,డాక్టర్. ఖలీఫా మొయిద్దిన్ ఏరియా కోఆర్డినేటర్, ఆర్ జి ఎం, క్లస్టర్ ఇంచార్జి బాలాజీ, పశువైద్య సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## వేగాన్ని నియంత్రించండి.. ప్రాణాలను కాపాడుకోండి

**తిరుపతి జిల్లా కార్యాలయం, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, నాయుడుపేట సబ్-డివిజన్ పరిధిలో రోడ్డు భద్రతా చర్యలలో భాగంగా, నాయుడుపేట నుండి తిరుపతివరకు ఉన్న హైవే ప్రాంతంలో ప్రత్యేక రోడ్డు భద్రతా మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్పీడ్ గన్ యంత్రంను ఉపయోగించి వాహనాల వేగాన్ని పర్యవేక్షించడం, నియంత్రించడం, అలాగే వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది. నాయుడుపేట డియస్పి చెంచు బాబూ సబ్-డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లకు స్పీడ్ గన్ యంత్రం వినియోగ విధానాన్ని వివరించి, హైవేలో అధిక వేగం వల్ల సంభవించే ప్రమాదాలను నివారించే చర్యలపై మార్గదర్శకత్వం అందించారు. వాహనదారులు నిర్దిష్ట వేగ పరిమితులను అతిక్రమించడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న దృష్ట్యా, అధికారులు స్పీడ్ గన్ సహాయంతో వేగాన్ని కొలిచి, అతివేగంగా ప్రయాణించే వాహనాలపై తగిన చలానాలు విధించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రజల ప్రాణరక్షణ ప్రధాన లక్ష్యంగా అనే నినాదంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.



### అంతర్ జిల్లాల టెన్నిస్ టోర్నమెంట్లో

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** 69వ అంతర్ జిల్లాల టెన్నిస్ గవర్నమెంట్ 2025-2026 సం,శ్రీ కాళహస్తిలో నిర్వహించారు. ఇందులో బాలికల అండర్ 17 నందు చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, పేటమిట్ట, మంగళ్ విద్యాలయంలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని సాయి సంజనా రెడ్డి మొదటి స్థానం సాధించగా, చిత్తూరు బి వి రెడ్డి పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థిని సుమేరా అన్సారీ రెండవ స్థానంలో నిలిచారు. బాయ్స్ అండర్ 19 నందు పి యస్ యన్ వివేకానంద జూనియర్ కళాశాల సెకండ్ ఇయర్ విద్యార్థి యం. వైష్ణవ సాయి రెడ్డి 5వ స్థానంలో నిలిచారు. వచ్చే నెల డిసెంబర్ లో రాజస్థాన్ అజ్మీర్ నందు అండర్ 17 డిల్లీ నందు జరిగే అండర్ 19 జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున వీరు ఆడనున్నారు. ఈ విద్యార్థులందరూ చిత్తూరు ఆఫీసర్స్ క్లబ్ కోచ్ బాలాజీ వద్ద శిక్షణ పొందుతున్నారు.



## సింధు రాజపురం పెద్దవంక పరిశీలించిన సిఆర్.రాజన్

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** బుధవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి సిద్ధా రాజపురం పెద్దవంకలో నీరు ఉధృతంగా ప్రవహించడంతో సుమారు 10 గ్రామాలపైగా రాకపోకలు అంతరాయం జరిగింది ఈ సంఘటన చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు సి సి ఆర్ రాజన్ దృష్టికి తెలియడంతో వెంటనే ఎస్ఆర్ పురం మండలం సింధూ రాజపురం పెద్దవంక నీటి ప్రవాహాన్ని పరిశీలించారు జిల్లా అధ్యక్షుడు నీటి ప్రవాహాన్ని పరిశీలించడంతో అక్కడున్న టిడిపి నాయకులు ఈ వంక వల్ల సుమారు 10 గ్రామాలు పైకిన రాకపోకలు ఆంతరాయం కలుగుతున్నది బ్రిడ్జ్ మంజూరు చేయించాలి అని జిల్లా అధ్యక్షుడు దృష్టికి తీసుకు రావడంతో దీనిపై జిల్లా కలెక్టర్ కి తెలియజేసి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్ హామీ ఇవ్వడం జరిగింది చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్ పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమా నాయుడు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయచంద్ర నాయుడు జిల్లా కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు ధరణి బాలాజీ నాయుడు సిద్ధయ్య శెట్టి దేవరాజులు జ్యోతి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



## ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం

**రొంపిచెర్ల-మేజర్ న్యూస్:** దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీ తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని రొంపిచెర్ల మండల బీజేపీ అధ్యక్షుడు గెరిగ నాగరాజ అన్నారు. బుధవారం రొంపిచెర్ల మండలంలో నిర్వహించిన బీజేపీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. భవిష్యత్తు లక్ష్యాలు, సంస్థాగతంగా బలోపేతం, పార్టీ గ్రామస్థాయి విస్తరణ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంట స్వదేశీ, ఇంటింటా స్వదేశీ కేవలం నినాదం కాదు మన దేశాన్ని స్వయం సమృద్ధి (ఆత్మ నిర్భరత) సుసాంపన్నాత వైపు నడిపించే తారకమంత్రం అని అన్నారు. దీనిని బీజేపీ నాయకులు కార్యకర్తలు అందరూ ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రధాని నరేంద్రమోది జీ సమర్ధ నాయకత్వంతో భారత్ అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాస్ లోకేష్, జిల్లా కార్యదర్శి అబ్బరెడ్డి వెంకటరమణ నాయుడు, ఏఎంసీ చైర్మెన్ కె.సుజాత, ఏఎంసీ డైరెక్టర్ చింతల వెంకటరమణ నాయుడు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వి. సుధాకరరెడ్డి, బీజేపీ నాయకులు అశోక్, శ్రీనివాసులు, వి.తేజ, వి. బుజ్జమ్మ, వై. శేషాద్రి నాయుడు, గోపి, హరి తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బొజ్జల బృందమ్మ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణంలో వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చేయమని అభ్యర్థించిన వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపించిన రూ.3,42,865 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి.విజయ్‌కుమార్. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు డీ.ఎం.పురం విద్యార్థులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం డిఎం.పురం పంచాయతీ పరిధిలో ఉన్న డీ.ఎం.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ మరియు నెట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హెచ్.ఎం సరస్వతి, వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్ తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణలో హెచ్.ఎం సరస్వతి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.అండర్ 17 బాలికల విభాగం నుండి 10 తరగతి యామిని,బాలుర నుండి సాయి కిరణ్ మరి అండర్ 14 నుండి ఎంపికైన ఇంద్రజ లను హెచ్.ఎం సరస్వతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు,వైస్ చైర్మన్ సంధ్య చంద్రశేఖర్‌లు అభినందించారు.అదేవిధంగా వాయల్పాడులో జిల్లా స్థాయిలో జరిగిన నెట్ బాల్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కె .ఆకాష్ నీ పీ.డీ కిషోర్ కుమార్,ఉపాధ్యాయులు మాలతి , కలై వాణి,రవి,బొజ్జా రాములు, సి.ఆర్పి కార్తవ రాయ,రాములు,రంజిత్ కుమార్ అభినందించారు.



## 7న డయల్ యువర్ ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** డయల్ యువర్ ఈవో కార్యక్రమం నవంబర్ 7వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తిఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌కి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

## ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ యువతకు కల్పిస్తున్న ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ మెంబర్ పొన్ను యుగంధర్





తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సర్వీస్ కో అప్‌సొసైటీ లిమిటెడ్ చిత్తూరు వారి ఆధ్వర్యంలో వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు విధానాల వ్యవస్థాపక అవకాశాలపై యువతను ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్సీ మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సి బాబు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా యుగంధర్ మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సబ్సిడీతో కూడిన రుణాలను అందిస్తున్నాయని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా, ఇండియన్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ఫిషర్స్ డిపార్ట్మెంట్, పశుసంవర్ధక శాఖ సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## భక్తుల శివనామ స్మరణల నడుమ వేడుకగా జ్వాల తోరణం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** కోదండరామస్వామి వారి ఆలయ దక్షిణమాడ వీధిలోని చిగోర ఆధ్యాత్మిక కేంద్రం ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం ఘనంగా అఖండ దీపారాధన, సహస్ర దీపాలంకరణ, రమాసహిత సత్యనారాయణ వ్రతం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమఅభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, చిగోరా ఆధ్యాత్మిక కేంద్ర వ్యవస్థాపకులు చిత్రపు హనుమంతరావు మాట్లాడుతూ బుధవారం సాయంత్రం 5.30 గంటలకు ధాత్రి పూజ, 6:30 గంటలకు జ్వాలాతోరణం, 6.45 గంటలకు అఖండ దీపారాధన సహస్ర దీపాలంకరణ,7 గంటలకు రమాసహిత సత్యనారాయణ వ్రతం, 9 గంటలకు పంచ హారతి, ప్రసాద వితరణ జరిగిందన్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు పరమ శివుని తోపాటుగా జ్వాలా తోరణ ప్రవేశం చేసి ప్రసాదం స్వీకరించి ఆదేవదేవుని అనుగ్రహం పొందారని వివరించారు. ఈకార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ పీజీ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ స్వరాజ్య లక్ష్మి, సిఆర్‌కే శేషగిరిరావు, భాగవతుల జయలక్ష్మి, లక్ష్మీ రంగనాథన్, డి లీలావతి, అపర్ణ, రాధా, శ్రీనివాసమూర్తి, గోవింద రాజన్, సురేష్ బాబు, కేశవులు, పి ఆర్ ఎల్ కుమార్ పాల్గొన్నారు.



## స్మార్ట్ సిటీ ఎక్స్‌పోలో కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్పెయిన్‌లోని భార్సిలోన పట్టణంలో జరుగుతున్న ప్రపంచ స్మార్ట్ సిటీ కాంగ్రెస్ ఎక్స్పోలో తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొన్నారు. స్పెయిన్‌లోని భార్శిలోన పట్టణంలో ప్రపంచ స్మార్ట్ సిటీ కాంగ్రెస్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నారు. ఈ ఎక్స్పోకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరపున రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య, విశాఖపట్టణం కమిషనర్ కేతన్ భార్గవ్‌లు



పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ ఎక్స్పో జరగనుంది.

## సోషలిస్టు విప్లవ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** "సోషలిస్ట్ విప్లవ దినోత్సవాన్ని" జయప్రదం



చేయాలని సిపిఎం, సిఐటియు,కెవిపిఎస్, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణపరిధిలోని మాయాబజార్, వివేకానంద రోడ్డు, ముత్యాలపేట, ఎన్టీఆర్ కాంప్లెక్స్, గాంధీ మున్సిపల్ బిల్డింగ్స్, రైతు బజార్, రాజా వీధి, ప్రజల నివాసాలు ఉంటున్న ప్రాంతాలలో ప్రధాన కూడళ్ళలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతులు, కూలీలు పొలాల్లో, కార్మికులు ఫ్యాక్టరీల్లో, ఉద్యోగులు ఆఫీసుల్లో కష్టపడి శ్రమ చేస్తేనే మన సమాజం నడుస్తోందని, మన అందరి అవసరాలూ ఆ శ్రమ ద్వారానే తీరు తున్నాయని, కానీ ఇప్పుడు ఆ శ్రమ పట్ల గౌరవం చూపకపోగా కష్టాన్ని చులకనగా చూసే ధోరణి సమాజంలో ఎక్కువగా నడుస్తోందన్నారు. అక్టోబర్ విప్లవ దినోత్సవ స్ఫూర్తితో 'సోషలిజం-మానవ వికాసం' అంశంపై సి.పి.ఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ శ్రీనివాసరావు ప్రసంగిస్తారన్నారు. నవంబర్ 7వ తేదీ ఉదయం 10:30 గంటలకు తిరుపతిలోని వేమనవిజ్ఞాన కేంద్రంలో సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరుప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు పట్టణ కార్యదర్శి బివి రమణయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారా. కోటేశ్వరరావు, వడ్డిపల్లి చెంగయ్య, కెవిపిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, అడపాల ప్రసాద్ ఏంబేటి చంద్రయ్య, యేకుల రమ ణయ్య, సీనియర్ నాయకులు గండికోట మధు, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

## దేశమ్మ దేవాలయం 33వ వార్షికోత్సవం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పట్టణంలో భక్తుల కోరికలను కొంగుబంగారం చేస్తున్న దేశమ్మ దేవాలయము నందు బుధవారం 33వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మ వారి ఆలయంలో తెల్లవారి జామున ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. నిత్య కైంకర్య చర్యలను నిర్వహించారు. అమ్మవారికి పాలు పెరుగు తేనె నెయ్యి పసుపు కుంకుమ ఇతర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రములు కట్టి, బంగారు ఆభరణాలు, సువాసనలు గోలిపే పుష్పాలతో అమ్మవారిని విశేషంగా అలంకరించారు. లలితా సహస్ర నామార్చన, దేవి ఖడ్గమాల, దేవి అష్టోత్తరంతో కుంకుమ అర్చన గావించి, ధూప, దీప, నైవేద్య,





కర్పూర హారతులు భక్తులు అమ్మగారికి సమర్పించారు. దర్శనం చేసుకున్న భక్తులకు ఆలయ ధర్మకర్తల మండలి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాగూరు చంద్రశేఖర్, మా పాటి నారాయణ, మాపాటి భువనేశ్వరి, ఆలయ కమిటీ హర్షవర్ధన్, లోకేష్, ఆర్.నటరాజ, ఆర్.నిత్యానందం, కే.బలరామన్, ఏ.పోతన, మురళీశ్వరి ఆర్.బాలాజీ, పద్మావతిలకు, ఆలయఅర్చకులు భాగ్యలక్ష్మి, నిర్మల, తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించారు.

## రెండేళ్లలో 241 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం శ్రీకాళహస్తి పట్టణంలో జరిగింది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు బాధితులు ఇంటి వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధిని బొజ్జల బృందమ్మ పంపిణీ చేశారు. బృందమ్మ మాట్లాడుతూ పట్టణంలో కొంతమందికి ఆరోగ్యం క్షీణించిందని వారికి సహాయం చేయవలసినదిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి వారి విన్నపాన్ని గుర్తించి ముఖ్యమంత్రి సహాయ నిధిని విడుదల చేయడం ఆ సహాయ నిధిని వారి ఇండ్ల వద్దకే వెళ్లి అందించి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి పేదవారికి ఈ రూపంలో సహాయం చేయడం చాలా సంతోషకరమని ఈరోజు పట్టణం బి మల్లేశ్వరికి 27941. రూపాయలు ఏ పరమేశ్వరికి 25000. ఎస్ నరేష్ కి 84928. రూపాయలు ఏ రాంప్రసాద్‌కు 176499. ఎల్ గోపాల్ కు 20524. రూపాయలు బి బుజ్జమ్మ కు 90728. పి నీరజ కు 35914. రూపాయలు మొత్తం కలిసి 461534. రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సంవత్సరం కాలంలో శ్రీకాళహస్తి



నియోజకవర్గంలో 241 మంది బాధితులకు 2, 62,60,033. అందించామని మహిళలకు ఎన్నో మంచి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేస్తున్నాడని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ మూడో వార్డు గోవిందు, మూడో వార్డు శివ బ్యాంకు కరీం, షఫీ, వెంకటేష్ చౌదరి, అస్మత్, రామచంద్రయ్య, కరీం, జహీర్ అహ్మద్, దారా పాండు, కేవీ ప్రతాప్, నాగరాజు, నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.